
# జర్నలిస్ట్ డైరీ

తెలుగు దినపత్రిక



సంపుటి :12 సంచిక :329 శనివారం 1-8-2026 పేజీలు:8 వెల:3 https://www.epaperjournalistdiary.com/


## విదేశీ విద్యార్థులపై ట్రంప్ పిడుగు!




2

- ఓపీటీ ప్రోగ్రామ్ చేయాలంటే లక్ష డాలర్ల ఫీజు కట్టాల్సిందే
- పతిపాదనలు సిద్ధం చేస్తున్న డొనాల్డ్ ట్రంప్ సర్కార్!
- లక్షల మంది భారతీయ విద్యార్థులపై ఎఫెక్ట్: నిపుణులు

అమెరికాలో చదివి ఉద్యోగం చేయాలనే భారతీయ విద్యార్థుల కలలకు భారీ షాక్ తగిలే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇరాన్ పై ఏకంగా 95 లక్షల రూపాయల (1 లక్ష డాలర్లు) ఫీజు విధించే ప్రతిపాదన వెలుగులోకి రావడంతో, విదేశీ విద్యార్థుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఈ నిర్ణయం అమల్లోకి వస్తే అమెరికాలో చదువు పూర్తయ్యాక ఉద్యోగం చేయాలనుకునే వేలాది మంది భారతీయులపై భారీ ప్రభావం పడే అవకాశం ఉంది.

## పాకిస్థాన్‌లోనూ కాక్రోచ్ తరహా పార్టీ..




2

- భారత్ తరహాలో పాక్‌లోనూ కొత్త ఉద్యమం
- 'కాక్రోచ్ పార్టీ' పేరిట సోషల్ మీడియాలో సందడి
- అవినీతి, ఆర్థిక సమస్యలపై పోరాటమే లక్ష్యమని వెల్లడి
- విద్య, విద్యుత్, నీటి సమస్యలపై ఫోకస్
- లక్ష దాటిన ఫాలోవర్లు.. పెరుగుతున్న ఆదరణ
- 'దేశం ప్రజలది.. మాఫియాది కాదు' నినాదం
- ఐక్యతతో మార్పు కోసం పిలుపు

భారత్‌లో జెన్-జీ ఉద్యమం సృష్టించిన సంచలనం ఇప్పుడు పాకిస్థాన్‌కూ చేరింది. 'పాకిస్థాన్ కాక్రోచ్ పార్టీ' పేరుతో సోషల్ మీడియాలో ఆవిర్భవించిన కొత్త గ్రూప్.. అవినీతి, ఆర్థిక సంక్షోభం, పేలవ పాలనపై పోరాటమే తమ లక్ష్యమని ప్రకటించింది. ఇప్పటికే లక్షకు పైగా ఫాలోవర్లను ఆకర్షించిన ఈ ఉద్యమం పాక్‌లో రాజకీయ చర్చకు దారితీస్తోంది.



## సీఎం రేవంత్ రెడ్డి భాష సరిగ్గా లేదు

- బాధ్యతాయుతమైన పదవిలో ఉండి విమర్శలు చేయడమా
- ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అని ప్రస్తావించడం తప్పు
- విద్యాశాఖ మంత్రిగా కొనసాగుతూ విద్యార్థులను అవమానపరచడమా
- విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడమా
- ప్రజలు గమనిస్తున్నారు సరైన టైంలో బుద్ధి చెబుతారు
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణ ముఖ్యమంత్రి, స్వయంగా పాఠశాల విద్య, ఉన్నతవిద్య, సాంకేతిక విద్య శాఖ బాధ్యతలు చూస్తున్న రేవంత్ రెడ్డి.. ఇంజినీరింగ్ విద్యార్థులను 'క్రిమినల్ వేస్ట్' అని ప్రస్తావించడం.. ఆయన బాధ్యతారాహిత్యానికి నిదర్శనం అని కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి ఆరోపించారు. సీఎం వంటి బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న వ్యక్తి.. ఒక సమస్యపై ఆరోగ్యకరమైన, నిర్మాణాత్మకమైన చర్చను ప్రారంభించి.. వ్యవస్థలో మార్పుకోసం ప్రయత్నం చేస్తే బాగుంటుంది. కానీ, విద్యార్థులపై 'క్రిమినల్ వేస్ట్' అనే పదాలను వాడటాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను. హార్వర్డ్ యూనివర్సిటీలో వీకెండ్ క్లాసులో నేర్చుకున్న రెండు పదాలను ఇక్కడికొచ్చి వాడేద్దామనే ప్రయత్నంలో 'జెన్-జే'ని అవమానిస్తున్నాననే విషయం కూడా ముఖ్యమంత్రి మర్చిపోయినట్లున్నారన్నారు. అసలు, రెండున్నరేళ్లుగా ముఖ్యమంత్రిగా, విద్యామంత్రిగా ఉన్న వ్యక్తి ఈ రంగంలో మార్పులకోసం ఏం చేశాడో చెప్పాల్సింది పోయి.. తెలిసీ, తెలియని పదాలను వాడి తానేదో మేధావినని నిరూపించుకునే ప్రయత్నం చేయడం దురదృష్టకరం అని అన్నారు. అయినా రెండున్నరేళ్ల తర్వాత హఠాత్తుగా సీఎం నిద్రనుంచి మేల్కొని.. ఇంజినీరింగ్ విద్యా ప్రమాణాల గురించి ఎందుకు మాట్లాడాల్సి వచ్చిందో చెప్పగలరా? విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించమని అడుగుతున్నారనే ఆక్రోశంతో ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్స్‌తో పోల్చడం సిగ్గుచేటు. -మిగతా 2 లో


# రండి...పెట్టుబడులు పెట్టండి

### పూర్తి సహకారమందిస్తాం

- న్యూయార్క్‌తో పోటీపడే వాతావరణం తెలంగాణ సొంతం
- భారత ఫ్యూచర్ సిటీలో ప్రపంచ ప్రఖ్యాత 500 కంపెనీలు
- 2037 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- ఏఐ సునామీని తట్టుకునేలా నైపుణ్య అభివృద్ధిపై దృష్టి
- సీఐఐ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** 'రండి...తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి. మీకు పూర్తి సహకారమందిస్తాం. తెలంగాణ అంటేనే వ్యాపారం. న్యూయార్క్ తో పోటీపడే వాతావరణం తెలంగాణలో ఉంది .' అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిఐఐ ఉత్తర భారత ప్రతినిధులతో అన్నారు. తెలంగాణలోని ప్రజా ప్రభుత్వం పెట్టుబడులకు రక్షణగా నిలుస్తుందని సీఎం హామీ ఇచ్చారు. శుక్రవారం హైదరాబాద్ లో సీఐఐ ఉత్తర భారత ప్రతినిధులతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ 140 ఏళ్లుగా విజయవంతంగా కొనసాగుతున్నట్లే, సీఐఐ కూడా 130 ఏళ్ల నుంచి విజయవంతంగా కొనసాగుతోందన్నారు. తెలంగాణ బిడ్డ పి.వి.నరసింహారావు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు తీసుకువచ్చిన సరళీకరణ, -మిగతా 2 లో





## ఆగస్టులో అరకొర వర్షాలే!

- బలహీనపడనున్న నైరుతి రుతుపవనాలు
- ఆగస్టులో సాధారణం కంటే తక్కువ వర్షాలు
- ఎల్‌నినో ప్రభావంతో వానలకు బ్రేక్
- దేశవ్యాప్తంగా 94 శాతం మాత్రమే వర్షపాతం: ఐఎండీ
- జూలైలో సాధారణ వర్షాలు.. ఆగస్టుపై ఆందోళన
- చాలా ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితుల సూచనలు

2



## జన నేతకు కన్నీటి వీడ్కోలు

- పెద్ది సుదర్శన్‌రెడ్డి అంతిమ యాత్రకు వేలాది జనం
- అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- మంత్రి సీతక్క, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు నివాళి

**నర్సంపేట జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భౌతికకాయానికి శుక్రవారం జనం కన్నీటి వీడ్కోలు పలికారు. అధికార లాంఛనాల మధ్య ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించింది. ఈ నెల 26న గుండెపోటుతో హనుమకొండలోని రోహిణి ఆస్పత్రిలో చేరిన పెద్ది సుదర్శన్ రెడ్డి పరిస్థితి విషమంగా ఉండడంతో సికింద్రాబాద్ యశోద ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న ఆయన పరిస్థితి విషమించి శుక్రవారం అర్ధరాత్రి 12:30 గంటలకు మరణించినట్టు వైద్యులు తెలిపారు. అక్కడి నుంచి ఆయన భౌతికకాయాన్ని హనుమకొండ మీదుగా నర్సంపేటకు తీసుకొచ్చారు. వరంగల్-నర్సంపేట ప్రధాన -మిగతా 2 లో

## పీవోజేకేలో ఆందోళనలపై పాక్ మారణకాండ..



- నాలుగు రోజుల్లో 42 మంది మృతి.. వందల మందికి గాయాలు
- పాక్ చర్యలను తీవ్రంగా ఖండించిన భారత్
- శాంతియుత నిరసనలపై బలగాల ప్రయోగం సరికాదన్న కేంద్రం
- ప్రపంచం స్పందించాలని భారత విదేశాంగ శాఖ పిలుపు
- 'సొంత ప్రజలపైనే పాక్ కర్కశ వైఖరి'
- ఎన్నికల బహిష్కరణతో పాక్‌కు ఎదురుదెబ్బ
- 51వ రోజుకు చేరిన పీవోజేకే ఉద్యమం

2

పాక్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ (పీవోజేకే)లో నిరసనకారులపై పాకిస్థాన్ ప్రభుత్వం సాగిస్తున్న అణచివేతపై భారత్ తీవ్రంగా మండిపడింది. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ప్రజలపై బలగాలను ప్రయోగించి 40 మందికిపైగా ప్రాణాలు కోల్పోయేలా చేసిందని ఆరోపించింది. పాక్ చర్యలను అంతర్జాతీయ సమాజం ఖండించాలని, ఆ దేశాన్ని జవాబుదారీగా నిలపాలని న్యూఢిల్లీ డిమాండ్ చేసింది.




## సర్ గడువు పెంపు

- ఆగస్టు 8 నుంచి 10 వరకు అభ్యంతరాల స్వీకరణ
- ఆగస్టు 10న ముసాయిదా ఓటర్ల జాబితా
- అక్టోబర్ 12న తుది ఓటర్ల జాబితా విడుదల

**హైదరాబాద్, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణలో మరోసారి సర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) గడువును పొడిగిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఆగస్టు 10 వరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ గడువును పెంచుతున్నట్లు పేర్కొంది. ఇప్పటి వరకు ఎన్యుమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శనరెడ్డి కోరారు. వాస్తవానికి తెలంగాణలో తొలుత జూలై 24తో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు ముగుస్తుండగా.. కేంద్ర ఎన్నికల సంఘం ఈ గడువును ఆగస్టు 3వరకు పొడిగించింది. ఆగస్టు 3న రేషనలైజేషన్, పోలింగ్ స్టేషన్స్ రీ -మిగతా 2 లో



## ఇరాన్‌పై భూ దిగ్బంధం..

- ఇరాన్‌పై ఒత్తిడి పెంచేందుకు అమెరికా--ఇజ్రాయెల్ వ్యూహం
- భూ దిగ్బంధనంతో ఆర్థికంగా దెబ్బతీయాలని యోచన
- ఎగుమతులు, దిగుమతులపై ఆంక్షలే లక్ష్యం
- సముద్ర దిగ్బంధానికి కొనసాగింపుగా కొత్త ప్రణాళిక
- ట్రంప్--నెతన్యాహు భేటీలో కీలక చర్చలు
- సరిహద్దు మార్గాల నియంత్రణపై దృష్టి
- ఇరాన్ ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకున్న వ్యూహం

**న్యూఢిల్లీ,** ఇరాన్‌పై నెలల తరబడి సాగిస్తున్న దాడులు ఆ దేశాన్ని తమ నియంత్రణలోకి తీసుకురావడంలో విఫలమైన నేపథ్యంలో ఇస్లామిక్ రిపబ్లిక్‌పై ఆర్థిక ఒత్తిడిని పెంచేందుకు అమెరికా, ఇజ్రాయెల్ ఏదో ఒక రకమైన భూ దిగ్బంధనాన్ని అమలు చేసే విషయంపై చర్చలు సాగిస్తున్నాయి. ఈ భూ దిగ్బంధం కొంతకాలంగా అమలవుతున్న సముద్ర దిగ్బంధనానికి అనుబంధంగా ఉండవచ్చని విదేశీ మీడియా తెలిపింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు పరిశీలనలో ఉన్న అనేక ప్రతిపాదనల్లో ఇది ఒకటి. మంగళవారం ఓవల్ ఆఫీసులో సమావేశమైన సందర్భంగా ట్రంప్, నెతన్యాహు గతిశీల, గతిశీల యేతర మార్గాల ద్వారా ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి పెంచే విషయాన్ని చర్చించినట్లు మీడియా తెలిపింది. ఎగుమతులు, దిగుమతుల ప్రవాహాన్ని -మిగతా 2 లో

### ఆగస్టులో ఇందిరమ్మ టవర్స్ నిర్మాణాలకు

# శ్రీకారం

### టెండర్ ప్రక్రియ ప్రారంభం.. నిర్మాణాలకు సిద్ధమైన ప్రభుత్వం

- మరో నాలుగు నియోజకవర్గాల్లో స్థలాల గుర్తింపు పూర్తి
- ఆధార్ ఒక్కటే కాదు.. నివాస ధృవీకరణకు పలు పత్రాలు చెల్లుబాటు
- ఇల్లు రాకపోతే రూ. 10 వేల ఈఎండీ వంద శాతం తిరిగి చెల్లింపు
- దరఖాస్తులకు ఆగస్టు 10 చివరి తేదీ : మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్ జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ టవర్స్ పథకం కింద తొలి విడత గృహ నిర్మాణ పనులను ఆగస్టు చివరి వారంలో ప్రారంభించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ద పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం సచివాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన మంత్రి గారు ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి సంబంధించిన టెండర్ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని, అది పూర్తికాగానే పనులు -మిగతా 2 లో

## పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.5 వేల జరిమానా




**రామగిరి:జూలై 31, (జర్నలిస్ట్ డైరీ) :**
రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ పెద్దపల్లి పోక్సో ప్రత్యేక న్యాయస్థానం తీర్పు వెలువరించింది.నిందితుడు ఎండీ రహీంపాషా,తండ్రి కాజమియా 36 సం,శివరాం నగర్ పన్నూర్ గ్రామం,రామగిరి మండలం, పెద్దపల్లి జిల్లా. వివరాల్లోకి వెళితే
బాధితురాలు తండ్రి 05-11-2020 నాడు తన 14 సంత్సరాల కుమార్తె ఇంటి నుండి కనిపించకుండా పోయిందని పిర్యాదు చేయడం తో రామగిరి పోలీస్ స్టేషన్ లో క్రైమ్ నెంబర్ 138/2020 ంవ్ష 363 ఐ పి సి కింద కేసు నమోదు చేశారు దర్యాప్తు సమయం లో బాధితురాలు ను గుర్తించి ఆమె వాంగ్మూలం నమోదు చేయగా నిందుతుడు ఎండీ రహీం పాషా ప్రేమ వివాహం పేరుతొ మోస పూరితంగా తీసుకెళ్లి లైంగిక దాడికి పాల్పడినట్లు వెల్లడయింది దీంతో దర్యాప్తు లో సేకరించిన ఆధారల మేరకు కేసు లో సెక్షన్ 366-ఏ 376(2)(3) ఐ పి సి మరియు పోక్సో చట్టం సెక్షన్ 6 లను చేర్చి సెక్షన్ ఆల్టరేషన్ మెమో ను న్యాయస్థానం లో సమర్పించారు అప్పటి ఏసీపీ వి.ఉమేందర్ మరియు ఏ.మహేందర్ ఎస్ ఐ లు కేసు దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.అనంతరం దర్యాప్తు పూర్తి చేసి చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు.పెద్దపల్లి పోక్సో ప్రత్యేక న్యాయస్థానంలో కేసు విచారణ జరగగా,న్యాయమూర్తి స్వప్నరాణి ఇరుపక్షాల వాదనలు,సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితుడు ఎండీ రహీం పాషా మీద నేరా అభియోగాలు రుజువయ్యాయని నిర్ధారించి నిందితుడికి 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5.000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.ఈ కేసులో నేరం రుజువై నిందితుడికి శిక్ష పడడంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్,ఎం సాధ్యారాణి భరోసా లీగల్ కౌన్సిలర్ లు సమర్థవంతంగా కీలక పాత్ర పోషించారు.పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి,ఏసీపీ మడుతా రమేష్ పర్యవేక్షణలో సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టడంలో సహకరించిన మంథని సీఐ బుద్దె స్వామి , రామగిరి ఎస్సై టీ .శ్రీనివాస్ ,కోర్టు కానిస్టేబుల్ సి డి ఓ ఎస్ కె షాహాభాజ్ ,లైజన్ ఆఫీసర్ పి. కోటేశ్వరరావులను రామగుండం పోలీస్ కమిషనర్ డీఐజీ అంబర్ కిషోర్ ఝా,ఐపీఎస్. అభినందించారు.

## ప్రభుత్వ సేవలో డీటీఓ కొండ కరుణాకర్ సేవలు అభినందనీయం



**పెద్దపల్లి, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
ప్రభుత్వ సేవలో నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహించి కొండ కరుణాకర్ సహ ఉద్యోగులకు ఆదర్శంగా నిలిచారని టీజీఓఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, జిల్లా వ్యవసాయ అధికారి డీఏఓ తూము రవీందర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా ఖజానా శాఖ సహాయ సంచాలకులు డీటీఓ, టీజీఓఎస్ ట్రెజరర్ గా పదవీ విరమణ పొందిన సందర్భంగా టీజీఓఎస్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి నాయకత్వం వహించిన తూము రవీందర్ మాట్లాడుతూ ఆయన తన సుదీర్ఘ ఉద్యోగ జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కూడా ఆయన ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో శేష జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తూము రవీందర్ తో పాటు ఇతర అధికారులు ఆయనను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీఓ సాజిద్ అలీ, డీఏఓ రవీంద్రనాథ్, డాక్టర్ సురేష్, డాక్టర్ మల్లేష్‌లతో పాటు ఖజానా శాఖ అధికారులు, టీజీఓఎస్ నాయకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు వీడ్కోలు పలికారు..

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు తేదీని ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి పొడిగించింది.



**/మహబూబాబాద్ జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
తెలంగాణ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ గడువు తేదీని ఎన్నికల సంఘం(ఈసీ) మరోసారి పొడిగించింది. ఆగస్టు3వ తేదీతో పూర్తి కావాల్సిన ఎన్యూమరేషన్ ప్రక్రియను ఆగస్టు 10 వరకు పొడిగిస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది... ఎన్యుమరేషన్ ఫారాలు పంపిణీ పూర్తయినప్పటికీ, ఓటర్లు వాటిని నింపి ఇవ్వాల్సి ఉంది.

**తెలంగాణలో 77.12 శాతం ఎన్యుమరేషన్ పూర్తి..**
ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ పూర్తవ్వాల్సి ఉంది. జూన్ 25 నుంచి రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ జరుగుతోంది. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 77.12 శాతం ఎన్యూమరేషన్ పూర్తయినట్లు ఈసీ తెలిపింది. హైదరాబాద్ నగరంలో 56.31 శాతం, రంగారెడ్డి జిల్లాలో 63.43 శాతం ఎన్యుమరేషన్ పూర్తయినట్లు గా ఎన్నికల సంఘం వెల్లడించింది. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో 61.37శాతం ఎన్యుమరేషన్ పూర్తయింది.

# మనోహరాబాద్ సమీపంలో జరిగిన దారుణ హత్యపై జిల్లా కోర్టు తీర్పు

**-తల్లి హత్య కేసులో దంపతులకు జీవిత ఖైదు**

**-ఒక్కొక్కరికి రూ.7 వేల జరిమానా..**

**-దర్యాప్తు చేసిన పోలీసులను అభినందించిన ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు**



**మెదక్, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
మెదక్ జిల్లా తూప్రాన్ పోలీస్ సర్కిల్ పరిధిలోని మనోహరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన వృద్ధురాలి హత్య కేసులో నిందితులైన సహజీవనం చేస్తున్న దంపతులు బి. కీరాజీ (36), జక్కుల చంద్రకళ (34)లిలకు మెదక్ జిల్లా ప్రధాన న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. అలాగే ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున మొత్తం రూ.14 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. నీలిమ తీర్పు వెలువరించినట్లు జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ తెలిపారు. ఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కీరాజీ, చంద్రకళలు చంద్రకళ తల్లి రాధ వద్ద ఉన్న నగదును కాజేయాలనే ఉద్దేశంతో హత్యకు కుట్ర పన్నారు. 2020 అక్టోబర్ 11న రాధకు మద్యం తాగించి, కీరాజీ నడిపిన ఆటోలో తీసుకెళ్లారు. కీరాజీకి పరిచయమున్న లక్కీ, సలీంలను కూడా వెంట తీసుకుని ఉప్పుగూడ నుంచి బోయిన్‌పల్లి మీదుగా మనోహరాబాద్ సమీపానికి చేరుకుని, హైవే పక్కన ఉన్న నిర్జన ప్రాంతంలో రాధను హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. హత్య అనంతరం నిందితులు హైదరాబాద్‌లోని ఉప్పుగూడ లో ఉన్న రాధ ఇంటికి వెళ్లి అక్కడ దాచిన రూ.4 లక్షల నగదును అపహరించినట్లు పోలీసులు గుర్తించారు. అందులో రూ.50 వేలును లక్కీ, సలీంలకు ఇచ్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. హత్యకు ఉపయోగించిన కత్తిని ఇంట్లో దాచిపెట్టగా, మిగిలిన డబ్బుతో బంగారం, వెండి వస్తువులు కొనుగోలు చేసి గుజరాత్‌కు వెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన సమయంలో నిందితులను అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో మనోహరాబాద్ పోలీసులు కేసు నమోదు చేయగా, అప్పటి దర్యాప్తు అధికారులు స్వామిగౌడ్, శ్రీధర్ సమగ్ర విచారణ చేపట్టి ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ప్రాసిక్యూషన్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ టి. వెంకటేశ్ సమర్థవంతంగా వాదనలు వినిపించడంతో,సాక్ష్యాధారాలను పరిశీలించిన న్యాయస్థానం నిందితులకు జీవిత ఖైదుతో పాటు ఒక్కొక్కరికి రూ.7 వేల చొప్పున జరిమానా విధించింది. ఈ కేసు దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమన్వయంలో విశేష కృషి చేసిన జిల్లా లైజనింగ్ అధికారి ఎస్ఐ బి. విఠల్, కోర్టు లైజనింగ్ పీసీ జి. రవీందర్‌గౌడ్, సీడీఓ మహిపాల్‌రెడ్డితో పాటు సంబంధిత పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు అభినందించారు.

# మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ

**-ఈ-కేవైసీ గడువు ఆగస్టు 31 వరకు**

**-రేషన్ కార్డుదారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద**



**మెదక్, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
మెదక్ జిల్లా పరిధిలోని రేషన్ కార్డుదారులు ప్రభుత్వం అందిస్తున్న ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్--2026 నెలలకు సంబంధించిన మూడు నెలల బియ్యం కోటాను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద సూచించారు. శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఈ వివరాలను వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు ఆగస్టు 1వ తేదీ నుంచి మూడు నెలల బియ్యం కోటాను ఒకేసారి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రేషన్ కార్డుదారుడు తమ సమీప ఫెయిర్ ప్రైస్ షాప్ (ఎఫ్‌పీఎస్) కు వెళ్లి మూడు నెలల బియ్యం కోటాను తప్పనిసరిగా పొందాలని కోరారు. అదే విధంగా రేషన్ కార్డులోని ప్రతి సభ్యునికి ఈ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియను ఆగస్టు 31వ తేదీలోపు పూర్తి చేయించాలని సూచించారు.ముఖ్యంగా చిన్నారుల ఈ-కేవైసీని ఐరిస్ (×తీఅం) పరికరం ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులందరి ఈ-కేవైసీ పూర్తి చేయడం ద్వారా ప్రభుత్వ సంక్షేమ సేవలు నిరంతరంగా అందుతాయని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ఫెయిర్ ప్రైస్ షాప్ డీలర్లు ఆగస్టు 1 నుంచి నిర్ణీత సమయానికి దుకాణాలను తెరిచి, లబ్ధిదారులకు మూడు నెలల బియ్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. అలాగే ఈ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న ప్రతి లబ్ధిదారునికి వ్యక్తిగతంగా సమాచారం అందించి, ఆగస్టు 31 నాటికి వంద శాతం ఈ-కేవైసీ పూర్తి చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి గ్రామంలో మైక్ ప్రకటనల ద్వారా మూడు నెలల బియ్యం పంపిణీ,ఈ-కేవైసీ పూర్తి గడువు గురించి విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, ప్రతిరోజూ బియ్యం పంపిణీతో పాటు ఈ-కేవైసీ ప్రక్రియను సమాంతరంగా నిర్వహించి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని జిల్లా సివిల్ సప్లై అధికారి నిత్యానంద డీలర్లకు సూచించారు.

# ఆగస్టు 1నుంచి ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు..

**-జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు**

**-తల్లిపాలే శిశువుకు తొలి రక్షణ కవచం : ఐసిడిఎస్ పిడి ప్రగడ విజయ**




**కర్నూలు రూరల్ బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
శిశువుల ఆరోగ్యవంతమైన ఎదుగుదల, సంపూర్ణ పోషణకు తల్లిపాలే అత్యుత్తమ ఆహారమనే సందేశాన్ని ప్రతి కుటుంబానికి చేరవేసే లక్ష్యంతో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను కర్నూలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించనున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను వేదికగా చేసుకుని గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యుల్లో తల్లిపాల ప్రాధాన్యతపై విస్తృత స్థాయిలో అవగాహన కల్పించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ,సాధికారత అధికారి ప్రగడ విజయ తెలిపారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ మరియు సాధికారత అధికారి ప్రగడ విజయ వెల్లడించారు. ప్రసవం జరిగిన మొదటి గంటలోనే శిశువుకు తల్లిపాలు పట్టించడం, మొదటి ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే ఇవ్వడం, అనంతరం తగిన అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం ద్వారా శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని ఆమె వివరించారు.వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు కౌన్సెలింగ్, గ్రామ సభలు, అవగాహన ర్యాలీలు, గృహ సందర్శనలు, ఐఈసీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తల్లిపాల ప్రాధాన్యత, శిశు పోషణ, తల్లి ఆరోగ్యం, కుటుంబ సభ్యుల సహకారం వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

**ప్రధాన అంశాలు...**
1.శిశు, చిన్నారుల పోషణ (ఐవైసీఎఫ్) విధానాలపై అవగాహన. 2.ప్రసవం అనంతరం వెంటనే తల్లిపాలు ప్రారంభించేలా ప్రోత్సాహం. 3. మొదటి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలు మాత్రమే ఇవ్వాలనే సందేశం. 4.తల్లిపాలిచ్చే తల్లులకు కుటుంబ సభ్యులు, సమాజం నుంచి సహకారం అందేలా చైతన్యం. 5. తల్లి ఆరోగ్యం, పరిశుభ్రత, సమతుల్య ఆహారంపై అవగాహన.ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయడంలో జిల్లాలోని గర్భిణులు, బాలింతలు, కుటుంబ సభ్యులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ భాగస్వాములు కావాలని జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ, సాధికారత అధికారి ప్రగడ విజయ పిలుపునిచ్చారు. తల్లిపాల ప్రాధాన్యతను ప్రతి ఇంటికీ చేర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు.

# అంగన్వాడీ, ఆశా కార్యకర్తలను అడ్డుకున్న పోలీసులు



**శ్రీ సత్యసాయి, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా పుట్టపర్తి కలెక్టరేట్ ముట్టడికి బయలుదేరిన అంగన్వాడీ, ఆశా కార్యకర్తలను పోలీసులు శుక్రవారం అడ్డుకున్నారు. కలెక్టరేట్ ఆవరణలోకి పరిమిత సంఖ్యలో మాత్రమే ప్రతినిధులను అనుమతిస్తామని పోలీసులు స్పష్టం చేయడంతో సీఐటీయూ నేతలు, పోలీసుల మధ్య స్వల్ప వాగ్వివాదం చోటుచేసుకుంది. అనంతరం కార్యకర్తలు రోడ్డుపైనే బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కలెక్టరేట్ వద్దకు చేరుకోవడంతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. అనంతరం పోలీసులు నిరసనకారులను శాంతింపజేయడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు మాట్లాడుతూ అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, అసంఘటిత రంగ కార్మికులు ఎన్నో ఏళ్లుగా ప్రజలకు సేవలు అందిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని, సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ కనీస గౌరవ వేతనం అమలు చేయడం లేదని ఆరోపించారు. గౌరవ వేతనాల పెంపు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత, పదవీ విరమణ ప్రయోజనాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, ఆగస్టు 15న "చలో విజయవాడ" కార్యక్రమాన్ని నిర్వహిస్తామని సీఐటీయూ నేతలు ప్రకటించారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక

# మస్తాన్ నగర్ కాలనీ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో కాలనీ వాసులు అధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో పాల్గొన్న గాంధీ.

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
కొండాపూర్ డివిజన్ పరిధిలోని మస్తాన్ నగర్ కాలనీ లో జరిగిన వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీలలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఐఏఎస్ అధికారి జి. సృజన, జోనల్ కమిషనర్ మయాంక్ సింగ్, డీసీ బాలకృష్ణ, తాజా మాజీ కార్పొరేటర్ హమీద్ పటేల్ , మరియు సీఎంసీ పలు విభాగాల అధికారులు , కాలనీల రేసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో కలిసి సమీక్షా సమావేశం జరిపిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ.
ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ... వన్ డే వన్ వార్డ్ కార్యక్రమంలో భాగంగా కాలనీల రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులతో సీఎంసీ అధికారులతో ముఖాముఖి సమావేశం నిర్వహించుకోవడం జరిగినది.కాలనీల వాసులు పలు సమస్యలను మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులను కమిషనర్ గారి దృష్టికి , నా దృష్టికి తీసుకురావడం జరిగినది అని తెలియచేసారు.
కాలనీల సమస్యలను ప్రథమ ప్రాధాన్యత గా తీసుకొని త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని, పనులలో అలసత్వం ప్రదర్శించకుండా త్వరితగతిన పూర్తి అయ్యేలా చూడలని తెలియచేసారు.
కొండాపూర్ డివిజన్ పరిధి లోనీ రోడ్లు, డ్రైనేజీ , విధి దీపాలు, మంచి నీటి వంటి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని, పార్క్ లను అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో సుందర శోభిత వనంలు గా తీర్చిదిద్దుతామని, ఓపెన్ జిమ్



లు ఏర్పాటు చేస్తామని , పిల్లలు, వృద్ధులు సేద తీరడానికి అనువుగా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేస్తామని, కాలనీలలో ప్రజలకు చక్కటి ఆహ్లాదకమైన ,ప్రశాంతమైన వాతావరణం కల్పిస్తామని తెలియచేసారుఅదేవిధంగా కొండాపూర్ వార్డ్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, సీసీ రోడ్ల కు నిదులు మంజూరి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని అసంపూర్తిగా మిగిలిపోయిన నాలల విస్తరణ పనులు చేపట్టాలని, నీటి ప్రవాహం సాఫీగా సాగేలా చూడలని, పార్క్ ల అభివృద్ధి మరియు సుందరీకరణ చేపట్టాలని, పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి కాలనీ లో పార్క్ లను అభివృద్ధి చేయాలని , ప్రజలకు చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని కమిషనర్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.
ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేస్తామని, కొండాపూర్ వార్డ్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి శాయ షేక్తుల కృషి చేస్తానని తెలియచేసారు.ప్రతి కాలనీలో ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణలో ఇంకుడు గుంత ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని, వర్షపు నీటి ని ఒడిసి పట్టుకోవాలని, ఇంటి ఆవరణ ప్రాంతంలో ఇంకుడు గుంత ను ఏర్పాటు చేసుకొని ప్రతి కాలనీ కి ఆదర్శంగా నిలవాలని ఒక సామాజిక బాధ్యత గా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని , మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తడి చేత పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య ఆటో సిబ్బందికి అందచేయాలని, పారిశుధ్య సిబ్బంది కాలనీలలో పేరుకుపోయిన చెత్త చెదరం , మట్టి కుప్పలను ఎప్పటికప్పుడు తొలగించాలని, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంను అందించాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు. టౌన్ ప్లానింగ్ విభాగం, జలమండలి విభాగం మరియు నాయకులు ,కార్యకర్తలు, కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిష్య విద్యాభివృద్ధికి సత్యనారాయణ సేవలు ప్రశంసనీయం



**నాంపల్లి (జులై 31) జర్నలిస్ట్ డైరీ.**
తెలుగు యూనివర్సిటీ జ్యోతిష్య విభాగ అధ్యాపకులు సత్యనారాయణ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జ్యోతిష్య విభాగ అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కేక్ కట్ చేసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ జ్యోతిష్య విద్యాభివృద్ధికి సత్యనారాయణ అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులు ఆయన బోధనా విధానం, మార్గదర్శకత్వం తమ విద్యా ప్రగతికి ఎంతో దోహదపడుతోందని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థులు సత్యనారాయణను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఫనీంద్ర, ప్రతిభ, విద్యార్థులు ప్రకాష్ శర్మ, అరుణ, రాజేంద్ర ప్రసాద్, చంద్రమౌళి, ఆదిత్య, ఉదయ్ కిరణ్, నిమ్మకంటి కృష్ణమూర్తి తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# దేవునిపల్లి గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి బోర్ వేయించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
ఫరూఖ్ నగర్ మండలం దేవునిపల్లి గ్రామంలో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను గుర్తించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ యాదవ్, గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు బోర్ వేయించి నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గ్రామస్థులు రవీందర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండి సేవలందిస్తున్నందుకు అభినందనలు తెలియజేశారు. ప్రజల అవసరాలను గుర్తించి వెంటనే స్పందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి గౌడ్, శ్రీనివాస్, గోవిందు, రవీందర్, బాలకృష్ణ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# వైశాలి నగర్ వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు నాలా లో గల్లంతైన వ్యక్తి కోసం మూడు రోజులుగా కొనసాగుతున్న గాలింపు చర్యలు.

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని వైశాలి నగర్ వద్ద ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు నాలా లో గల్లంతైన వ్యక్తి బాలయ్య(70) ఆచూకీ కోసం హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ కాలనీ లో కొనసాగుతున్న గాలింపు చర్యలో భాగంగా జోనల్ కమిషన్ నారాయణ్ అమిత్ మాలెం పాటి, డీసీ శ్రీనివాస్, డీసీ సేవా ఇస్లావత్, మరియు సీఎంసీ ఇంజనీరింగ్ విభాగం అధికారులు, హైడ్రా, పోలీస్, ట్రాఫిక్, ఎన్డీఆర్ఎఫ్ , జలమండలి అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో స్వయంగా పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ .గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్, సీఎంసీ, ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు పలు సూచనలు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ వైశాలి నగర్ రైల్వే అండర్ పాస్ వద్ద ప్రమాదవశాత్తు మ్యాన్ హోల్ బాలయ్య జరిపడటం చాలా బాధారమైన విషయం అని, సంఘటన చాలా దురదృష్టకరం అని, గల్లంతైన వ్యక్తి కోసం కొనసాగుతున్న గాలింపు చర్యలను వేగవంతం చేయాలని పోలీసు, హైడ్రా, ఎన్డీఆర్ఎఫ్ , సీఎంసీ, ఇంజనీరింగ్ విభాగం, జలమండలి అధికారులకు తెలియచేసి పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగినది అని అర్ధరాత్రి రెండు గంటల వరకు నాలా ఔట్ లెట్ మరియు చెరువు ఇన్ లెట్ ఔట్ లెట్



లను క్షుణ్ణంగా స్వయంగా ప్రత్యక్షంగా దగ్గరుండి పరిశీలించడం జరిగినది అని తెలియచేశారు . గాలింపు చర్యలను ముమ్మరం చేశాం అని, అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, ప్రతి మ్యాన్ హోల్ నుండి మ్యాన్ హోల్ వరకు క్షణంగా పరిశీలించడం జరిగినది అని, కెమెరాల ద్వారా క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది అని, అన్ని రకాల చర్యలు తీసుకున్నామని , ఆచూకీ కోసం అధికారులు అహర్నిశలు కృషి చేస్తున్నారు అని, వేగవంతంగా చేసి ఆచూకీ కనుకుంటామని, ఆచూకీ కోసం శాయశక్తుల కృషి చేస్తున్నామని, ఆచూకీ లభించే వరకు గాలింపు చర్యలను కొనసాగిస్తామని, మరింత ముమ్మరంగా గాలిస్తున్నామని తెలియచేశారు. వర్షాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ,అత్యవసరం తప్పితే బయటకు రాకూడదు అని, అధికారులు కూడా వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, పనులు జరుగుతున్న ప్రాంతాలలో రక్షణ చర్యలు చేపట్టాలని, నిర్లక్ష్యం వహించకూడదు అని తెలియచేశారు.
గల్లంతైన వ్యక్తి బాలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కి ధైర్యంగా ఉండాలని , మీకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, ప్రభుత్వం తరుపున అన్ని విధాలుగా సహాయం సహకారాలు అందేలా చూస్తానని, తన వంతు సహాయం ఎల్లవేళలో ఉంటుంది అని తెలియచేశారు.
ఈ కార్యక్రమంలో అధికారులు నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కుంటబడి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధకు ఘన వీడ్కోలు

**- సన్మానించిన 16వ వార్డు క్రిస్టియన్ కాలనీ కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
షాద్‌నగర్ పట్టణంలోని క్రిస్టియన్ కాలనీలో ఉన్న ప్రభుత్వ చిన్న కుంటబడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ పదవీ విరమణ సందర్భంగా శుక్రవారం ఘనంగా వీడ్కోలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 16వ వార్డు క్రిస్టియన్ కాలనీ కౌన్సిలర్ ఒగ్గు జయలక్ష్మి కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై అనురాధను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అనురాధ విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాల ప్రగతి కోసం ఎంతో అంకితభావంతో సేవలందించారని కొనియాడారు. ఆమె చేసిన సేవలు అందరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.
అనంతరం ఎంఈఓ, సహచర ఉపాధ్యాయులు మాట్లాడుతూ అనురాధతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, ఆమె పదవీ విరమణ అనంతర జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ--విద్యార్థులు, స్థానికులు తదితరులు పాల్గొని అనురాధకు శుభాకాంక్షలు తెలిపారు.

# పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**- సొంత నిధులతో రెండు హైమాస్ట్ లైట్స్ ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :**
జిల్లెడ్‌చౌదరిగూడ మండల పరిధిలోని పెద్ద ఎల్కిచర్ల గ్రామంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో రెండు హై మాస్ట్ లైట్స్ లను ఏర్పాటు చేశారు.చీకట్లను పారద్రోలుతూ గ్రామ కూడలిలో మెరుగైన వెలుతురును అందించేందుకు తన సొంత నిధులతో గ్రామం లో హై మాస్ట్ లైట్స్ ఏర్పాటు చేయడం పట్ల గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హై మాస్ట్ లైట్లలను గురువారం రాత్రి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎల్కిచర్ల గ్రామ సర్పంచ్ సోని శేఖర్,కొందుర్గు మండల జడ్పీటీసీ తనయుడు రామకృష్ణ, మహదేవ్ పూర్ గ్రామ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి జిల్లేడు చౌదరి గూడ మండల మాజీ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మీదిగడ్డ బాబురావు,గుంజల్ పహాడ్ గ్రామ సర్పంచ్ వెంకటయ్య,ఎదిర గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి దామోదర్ రెడ్డి, ముష్టిపల్లి గ్రామ సర్పంచ్ జంగయ్య, మల్కాపడ్ గ్రామ సర్పంచ్ రవీందర్,వీరన్న



పేట్ గ్రామ సర్పంచ్ సుమలత వెంకట్ రాములు, చింతకుంట తండ గ్రామ సర్పంచ్ దేవి రాంచరణ్,మండల్ ఉప సర్పంచ్ సంఘం అధ్యక్షులు దిమ గణేష్,పెద్ద ఎల్కిచర్ల గ్రామ ఉప సర్పంచ్ గుడిసె బాలరాజ్,తుమ్మలపల్లి గ్రామ ఉప సర్పంచ్ శేఖర్,ముష్టి పల్లి గ్రామ ఉప సర్పంచ్ కన్న మల్లేష్, ఏదిర గ్రామ ఉప సర్పంచ్ భాస్కర్,ఉప సర్పంచ్ ఖలీం,మాజీ ఎంపీటీసీ రమేష్, మాజీ సర్పంచ్ లు గౌస్,హరినాయక్,గోపాల్ నాయక్, ప్రేమ్ కుమార్,నాయకులు రమేష్ నాయక్, శ్రీనివాస్ రెడ్డి, బోళ్ల రాజు, రాంరెడ్డి,నర్సింలు, గుట్టంపల్లి శ్రీనివాస్ రెడ్డి,సలీం,అరవింద్ రెడ్డి,వినోద్ నాయక్,రాంరెడ్డి,కుర్వ మల్లయ్య, దిమ నరేష్, మురళి, గాలిగూడ శేఖర్, అమీర్,చెందు,హరీష్ రెడ్డి,దిక్షిత్ రెడ్డి, నవీన్ పటేల్, R. యాదయ్య,D. నర్సింలు,C. నాగయ్య, పి. యాదయ్య,k.ప్రతాప్ రెడ్డి,బి జగహన్, sd రియాజ్, sd, ఆజాద్,sd నజీన్, కార్తీక్,బుగ్గయ్య, D. శ్రీను,బి. మల్లేష్, కుమ్మరి శేఖర్,మల్లేష్, చందు నాయక్, నరేష్,సోహెల్, కావాలి నర్సింలు, జక్కం బాలు, తాండ్ర లక్ష్మయ్య, సత్యం గౌడ్, బుక్క అలీ, ఆరిఫ్, అస్లాం, కైఫ్,లక్ష్మయ్య, నర్సింలు, గౌవిల్లా కావాలి సత్యం, అజీజ్ మియా,అంజయ్య, రాములు, గిరా మోని శేఖర్,శేఖర్,వెంకటేష్,నర్సింహులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్ట్ డైరీ తెలుగు దినపత్రిక

# మానవత్వం చాటుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి

**- అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి రూ.2 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** అనారోగ్యంతో బాధపడుతున్న షాద్‌నగర్ పట్టణ వాసి పత్తి అంజయ్యకు మెరుగైన వైద్య చికిత్స కోసం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి రూ.2 లక్షల ఎల్ఓసి మంజూరు చేయించారు. బాధితుడి కుటుంబ సభ్యుల అభ్యర్థన మేరకు తక్షణమే స్పందించిన ఎమ్మెల్సీనవీన్ రెడ్డి. మంజూరైన ఎల్.ఓ.సి సహాయాన్ని టిఆర్ఎస్ నాయకుల ద్వారా లబ్దిదారునికి ఎమ్మెల్సి నవీన్ రెడ్డి కార్యాలయం షాద్ నగర్ లో అందజేశారు.ఈ కార్యక్రమంలో మొదళ్లగూడ సర్పంచ్ పెండ్యాల అరుణ రాజు, టిఆర్ఎస్ నాయకులు శేరి శ్రీనివాస్ రెడ్డి,అనుమరి రాజు,ఆవుల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలి

**-షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-కొందుర్గు మండలంలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** కొందుర్గు మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఎల్ నినో ప్రభావం కారణంగా వర్షపాతం పరిస్థితులు మారే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించి, మండలంలోని పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటల సాగు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అజం అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోగూరి పురుషోత్తం రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, జితేందర్, దామోదర్ రెడ్డి, గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్, బ్యాటరి కృష్ణారెడ్డి, రాములు గౌడ్, కేకే కృష్ణ, సర్పంచ్‌లు విక్రమ్, అంజి, రాజ్‌కుమార్, రమేష్, ప్రభాకర్, అశోక్, యాదయ్య, మల్లయ్య, రామస్వామి, మనయ్య, నర్సింలు, గోపాల్, రాజేందర్ గౌడ్, జంగయ్య, జీపీఓలు హరీష్, నరేష్, శ్రీకాంత్, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# పెద్ది సుదర్శన్ రెడ్డి సేవలు చిరస్మరణీయం: బీఆర్ఎస్ నాయకులు

**- షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ది సుదర్శన్ రెడ్డికి నివాళులు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (,జర్నలిస్ట్ డైరీ) :** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ షాద్ నగర్ పట్టణం శ్రీనగర్ కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి పార్టీ అభివృద్ధికి, ప్రజాసేవకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజన్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మాజీ మార్కెట్ చైర్మన్ మన్నె కవిత నారాయణ, కౌన్సిలర్లు వసంత శ్రీనివాస్, శారద శేఖర్, జయలక్ష్మి కిషోర్, గౌస్ జానీ, గోపాల్, ఎస్పీ శివ, సర్పంచ్ గీత వీరేశం, మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, యుగంధర్, జూపల్లి శంకర్, కానుగు అంతయ్య, నంద కిషోర్, చిన్న యాదగిరి, నాయకులు నక్కల వెంకటేష్ గౌడ్, లంకాల రాఘవేందర్ రెడ్డి, మల్లేష్, భువనేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచుల సమన్వయం.. అధికారుల స్పందనలతో గ్రామాలు పురోగతి సాధిస్తాయి

**-జిల్లేడు చౌదరిగూడెం మండల స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**-తాగునీరు, వ్యవసాయం, విద్యుత్ శాఖలు సీజనల్ ఇబ్బందులు లేకుండా చూసుకోండి**

**-మిషన్ భగీరథ నీరు కలుషితంపై సర్పంచుల ఆవేదన.. అధికారులపై తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం**





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 32 (జర్నలిస్ట్ డైరీ) :** ఎన్నికల సమయంలో మాత్రమే పార్టీలు పంతాలు.. ప్రజల అవకాశమిచ్చిన తర్వాత సర్పంచులుగా బాధ్యతలు చేపట్టిన మీరు గ్రామంలో అందరినీ సమన్వయం చేసుకుంటూ అధికారులతో సమస్యలు పరిష్కరించుకుంటూ గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లాలని షాద్ నర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వ పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ ఆదేశానుసారం మండల స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ...

ప్రస్తుత వర్షాభావ పరిస్థితులతో రైతులను ఎప్పటికప్పుడు ఆరుతడి పంటలను సాగు చేసుకునే విధంగా వ్యవసాయ శాఖ అప్రమత్తం చేయాలని ఏవో రాజేందర్ రెడ్డికి సూచించారు. వ్యవసాయ ఉద్యానవన శాఖల అధికారులు గ్రామాల్లో క్లస్టర్ల వారిగా సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీలను వివరించి వారు వినియోగించుకునే విధంగా చూడాలని అన్నారు. మొలకలు జీడిమెట్లలో ఉన్నందున ఇబ్బందులు పడుతున్న విషయాన్ని జాకారం సర్పంచ్ చంద్రశేఖర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందిస్తూ ఐదు నుంచి పది ఎకరాల ప్రభుత్వ స్థలం గుర్తించి ఇక్కడే మొక్కలు పెంచుకునే విధంగా కృషి చేయడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే అన్నారు.

**విద్యుత్ శాఖ ఏఈ నరసింహులు ఎమ్మెల్యే అభినందన**

జిల్లేడు చౌదరిగూడ మండలంలో ఇటీవల విద్యుత్ శాఖ బాధ్యతలు చేపట్టిన నరసింహ అన్ని గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా స్పందిస్తున్నారని అధికార ప్రతిపక్ష సర్పంచులు ఎమ్మెల్యే ముందు వివరించడంతో ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు. ఏ నరసింహులు శభాష్ ఇలాగే పని చేయండి మీకు గ్రామాల్లో సమస్యలు పరిష్కరించడానికి ఏ సామాగ్రి అవసరం ఉందో వెంటనే నాకు చెప్పండి నెలరోజుల్లోగా ఆ సమస్యలన్నింటినీ పరిష్కరించడానికి కృషి చేయండి అంటూ సూచించారు. గ్రామాల్లో గెలుపొందిన వారు ప్రజలకు జవాబు దారితనంతో పని చేయాల్సి ఉంటుంది కాబట్టి అధికారులు ఎప్పుడూ వారికి అందుబాటులో ఉండాలని సూచించారు. ధర్మ తండా బీజాపూర్ పద్మారం ముష్టిపల్లి తుమ్మలపల్లి చౌదరి గూడెం చెగిరెడ్డి ఘనపూర్ గ్రామాల సర్పంచులు పలు విద్యుత్ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే వాటిని పరిష్కరించాలని ఏఈకి సూచించారు.

**మిషన్ భగీరథ అట్టర్ ఫ్లాప్ అయ్యింది.. ఎమ్మెల్యే**

మిషన్ భగీరథ అధికారులు గ్రామాల్లో నీటి సరఫరాస క్రమంగా లేకున్నా, పనులు సరిగా పూర్తికాకున్నా పైకి రిపోర్టులు మాత్రం సక్రమంగా పంపించి ప్రజలను ఇబ్బంది పెట్టారని మిషన్ భగీరథ స్కీమ్ అట్టర్ ప్లాప్ అయిందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పలువురు సర్పంచులు గ్రామాల్లో నీటి సరఫరా సక్రమంగా రావడం లేదని మూడు రోజులు వస్తే మూడు రోజులు ఆపేస్తున్నారని, జిల్లేడులో నీరు పూర్తిగా కలిసిదంగా వస్తుందని సర్పంచ్ మౌనిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ కాస్లాబాద్ పంచాయితీ ఎన్నారై తండాలో మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో తండావాసులు అంత నేను ఎమ్మెల్యే కాకముందు సమస్యను నా దృష్టికి తీసుకు వస్తే వెంటనే గిరిజనుల అవసరాలను గుర్తించి సొంత ఖర్చులతో బోరు వేయించి వారికి తాగునీటి సమస్య పరిష్కరించాలని వివరించారు. తెదారుల జేబులు నింపడానికి గత ప్రభుత్వం పని చేసిందని దీనికి అధికారులు సైతం తప్పుడు నివేదికలిచారు అంటూ ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం.. ఎమ్మెల్యే**

జిల్లేడు చౌదరిగుడా మండలంలో సొంత కార్యాలయాలు నిర్మించడానికి కట్టుబడి ఉన్నానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. లాల్పాడు వరకు నాలుగు లైన్ల రహదారి చౌదరి గూడెం వరకు రెండు లైన్ల దాదారి మంజూరు చేసినట్లు గుర్తు చేశారు ప్రస్తుతం ఎంపీడీవో భవనం నిర్మిస్తున్నారని త్వరలో హాస్పిటల్ కోసం టెంకాయ కొట్టనున్నట్లు తెలిపారు. తహసిల్దార్ కార్యాలయం సైతం మంజూరు చేయించడానికి కృషి చేస్తానని అన్నారు. అందరి అభిప్రాయం మేరకే పోలీస్ స్టేషన్ కడదాం..ఎమ్మెల్యేజిల్లేడు చౌదరిగుడా మండలంలో పోలీస్ స్టేషన్ నిర్మాణం పై వస్తున్న ఆరోపణల విషయం నాకు ఇటీవల తెలిసిందని ప్రజలు అన్ని పార్టీల నాయకుల అభిప్రాయం మేరకు ప్రజా అవసరాలను పరిగణలోకి తీసుకొని పోలీస్ స్టేషన్ నిర్మిద్దాం అని అన్నారు. మండల కేంద్రంలో ఆసుపత్రి నిర్మించాలా వద్దా అంటూ సర్పంచ్లను అడిగి తెలుసుకున్నారు సర్పంచులు చప్పట్లతో హాస్పిటల్ మండల కేంద్రంలోని నిర్మించాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచులు ఓడిన అభ్యర్థులు గ్రామ పెద్దలు అందరూ కలిసి గ్రామాభివృద్ధి కోసం ఏం చేస్తే బాగుంటుంది అన్న విషయాలను పరిగణలోకి తీసుకోవాలని ఏ పరిస్థితుల్లో గెలిచిన ఎలా గెలిచిన ప్రజలు అవకాశం ఇచ్చిన సర్పంచులు శాశ్వతం కానీ ఈ పదవులలో కక్ష సాధింపులకు కాకుండా గ్రామాన్ని అభివృద్ధి చేసే దిశలో ముందుకు సాగాలని అవసరమైతే అన్ని శాఖల అధికారులను మండలానికి పంపిస్తానని సర్పంచులందరూ మీ సమస్యలు అధికారుల ద్వారా పరిష్కరించుకోవాలని అవి పరిష్కారం కాని నేపథ్యంలో నన్ను సైతం ప్రశ్నించే హక్కు మీకు ఉందని స్పష్టం చేశారు. అనంతరం రైతు వేదిక ఆవరణలో మొక్కను ఎమ్మెల్యే నాటారు. సమావేశంలో సర్పంచులు జాకారం చంద్రశేఖర్, పీర్జాపూర్ నర్సింలు, రావిరాల నీలయ్య, తూంపల్లి రామచంద్రయ్య, గుర్రంపల్లి జంగయ్య, ముష్టిపల్లి జంగయ్య, ధర్మ తండా చందు నాయక్, పద్మారం మోనాచారి, వాచ్ తండా రవి నాయక్, ఏదిర విజయలక్ష్మి, చెగిరెడ్డి గణపుర్ పావని, వీరన్నపేట సుమలత, ఇంద్రనగర్ మహబూబ్ బీ, వనంపల్లి అరుణ, తుమ్మలపల్లి సనా, లచంపేట్ సునీత, గాలి గూడెం స్వప్న, జిల్లేడు మౌనిక, వివిధ శాఖల అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

**-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి**

**-షాద్‌నగర్ లో అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన ఉద్యమకారులు**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** సెప్టెంబర్ 16న హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల రెండు తరాల అపూర్వ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. ఈ సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాన్ని శు క్రవారం షాద్‌నగర్ బ్లాక్ ఆఫీస్ ఆవరణలోని అమరవీరుల స్థూపం వద్ద స్థానిక ఉద్యమకారులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులకు న్యాయమైన హక్కులు, సంక్షేమ ప్రయోజనాలు అందేలా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమం ఈ శతాబ్దంలోనే అతిపెద్ద ప్రజా ఉద్యమమని పేర్కొన్న ఆయన, ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారులు ఇప్పటికీ సరైన గుర్తింపు, గౌరవం పొందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ హయాంలో కొద్దిమందికే అవకాశాలు లభించాయని, ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన విద్యార్థి నాయకులు, కార్మికులు, ఉద్యమకారులు తగిన గుర్తింపు పొందలేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించడం స్వాగతించదగ్గ విషయమని పేర్కొన్నారు. అయితే పోలీసు కేసులు లేని అనేక మంది నిజమైన ఉద్యమకారులు గుర్తింపుకు దూరమయ్యే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉద్యమ కారులందరూ సంఘటితమై తమ హక్కుల సాధన కోసం పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

ప్రధాన డిమాండ్లు

తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి. ఇల్లు నిర్మించుకునేందుకు ఆర్థిక సహాయం అందించాలి. ఉద్యమ కారులకు అధికారిక గుర్తింపు కార్డులు జారీ చేయాలి. ఉద్యమకారులకు పింఛన్ మంజూరు చేయాలి.

ఈ నాలుగు ప్రధాన డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 16న జరిగే సమ్మేళనానికి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఉద్యమకారుడు హాజరై విజయవంతం చేయాలని డాక్టర్ పిడమర్తి రవి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి, కౌన్సిలర్ దిలీప్ కుమార్, బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్, ఓయూ జేఏసీ నేత రహీమ్, విద్యార్థి నేత జాంగారి రవి, ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, నడికూడ యాదగిరి యాదవ్, ఆర్ల యాదయ్య యాదవ్, మేకల వెంకటేష్, అదేట్ల రాజు, రవికుమార్ గౌడ్, బీరప్ప, కుడుముల మల్లేష్, మహేందర్, మైలారం విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమర్ ఉన్నప్పుడే చేయాలి అమర్ నాథ్ యాత్ర

## వంగూరి గంగి రెడ్డి, సామాజిక వేత్త , రచయిత





అమర్నాథుడి సన్నిధి ఆధ్యాత్మిక పెన్నిధి. హిందువుల పవిత్ర తీర్థయాత్రల్లో అత్యంత కఠినమైనది అమర్నాథ్ యాత్ర .సముద్ర మట్టానికి 3888మీటర్లు లేదా 12,7 56 అడుగుల ఎత్తులో ఉన్న అమర్నాథ్ అనే పవిత్ర గుహను చేరుకోవడానికి రెండు బేస్ క్యాంపులు 1. పహల్గాం 2.బాల్టాల్.హెలికాప్టర్ సౌకర్యం కూడా వుంది.కానీ హెలికాప్టర్ ద్వారా వెళ్ళినా కూడా ఆరు కిలోమీటర్లు నడవడం గుర్రం లేదా పాల్కి ద్వారా వెళ్లాలి. వాతావరణం అనుకూలించకపోతే రద్దు చేస్తారు.పహాల్గమ్ నుండి 48 కిలోమీటర్లు చాలా సమయం పడుతుంది కాబట్టి ఎక్కువగా బాల్టాల్ బేస్ క్యాంపును ఎంచుకోవడం జరుగుతుంది.బాల్టాల్ నుండి పవిత్ర గుహ చేరుకోవడానికి దాదాపు 16 కిలోమీటర్లు కాలినడకన లేదా గుర్రం మీద లేదా పల్లకి ద్వారా వెళ్ళవచ్చు.గుర్రానికి 5వేలు పల్లకికి 20వేలు ఖర్చు అవుతుంది .ప్రభుత్వము రేట్లు ఫిక్స్ చేసింది కానీ ఆ రేట్లకంటే ఎక్కువ ధరకు మధ్యవర్తులు మాట్లాడి పంపిస్తూ ఉంటారు .అయితే మోసే వాళ్లకు మాత్రం తక్కువ ఇస్తారు మధ్య దళారీలు మిగతా సొమ్ము నొక్కేస్తారు.

పైకి వెళ్లే కొద్ది ఆక్సిజన్ లెవెల్స్ తగ్గుతాయి , చలి తీవ్రత , వర్షం పడటం కాలి నడకన వెళ్లాలంటే ఆయాసం.గుర్రాలపై వెళ్తే కుదుపులే కాకుండా కొన్నిసార్లు కింద పడేస్తాయి.పాల్కి(డోలీ) లో వెళ్లాలన్నా కదలికలకు ఒళ్లు హూనమవుతాయి. ఈ రకమైన సమస్యలుంటాయి కాబట్టే 13 నుండి 70 ఏండ్ల ఆరోగ్యవంతులకే అనుమతిస్తారు. అందుకే ఉమర్(వయసు) వున్నప్పుడే అమర్ నాథ్ యాత్ర చేయాలంటారు.

ఇటీవల షాద్ నగర్ వాసులు సామాజిక వేత్త ,కవి , రచయిత వంగూరి గంగిరెడ్డి (69) తమ సతీమణి పద్మజ(62)తో కలిసి అమర్ నాథ్ యాత్రను విజయవంతంగా ముగించారు.ఈ యాత్ర గురించి గంగిరెడ్డి తన అనుభవాలను ఇలా వివరించారు. అమర్నాథ్ యాత్ర చేయాలనే సంకల్పం చాలా కాలం నుండి ఉండింది . ఇది చాలా కఠినమైనదని వాయిదా వేయడం జరిగింది. అయితే 70 ఏండ్లు దాటిన తర్వాత వెళ్లడానికి అవకాశం లేదు. ఇప్పుడు నాకు 69 ఏండ్లు. ఇదే చివరి అవకాశం కాబట్టి “ ఉమర్ వున్నప్పుడే చేయాలి అమర్నాథ్ యాత్ర “. అని వెళ్ళడానికి సిద్ధపడి అమర్నాథ్ , వైష్ణోదేవి తోపాటు జమ్మూ కశ్మీర్,పంజాబ్,హర్యానా , హిమాచల్ ప్రదేశ్ మరియు చండీగఢ్ లోగల వివిధ ఆలయాలు, చారిత్రక ప్రదేశాలు,ప్రకృతి సౌందర్యం గల ప్రదేశాలను సందర్శించడానికి 18 రోజుల యాత్రకు నా సహధర్మచారిణి పద్మజ తో కలిసి బయలుదేరాను. అమర్నాథ్, వైష్ణోదేవి వంటి ప్రదేశాలలో పాల్కి (డోలీ) లో వెళ్లాను. డోలీ అంటే కుర్చీకి రెండు కర్రలు కట్టి నలుగురు మోస్తారు. ( డోలీలో నా శరీరాన్ని మోసిన సోదరులకు నేను ప్రత్యేక కృతజ్ఞతలు) .అయితే ఆక్సీజన్ సమస్య కొంత ఇబ్బందికరం.పర్వత ప్రాంతాల్లో దారి ఏటవాలుగా వుంటుంది. పైకి ఎక్కేటప్పుడు కిందికి వాలడం, కిందకి దిగేటప్పుడు ముందుకు జారడం, పక్కకు చూస్తే లోయలు . ఏ కాస్త అదుపు తప్పి లోయలో పడితే ఇంతే సంగతులు. ఇలాంటి భయంకరమైన పరిస్థితుల్లో కూడా చుట్టుపక్కల వున్న ప్రకృతి దృశ్యాలు కొంత ఆహ్లాదపరిచాయి. అన్నిటికీ మించి భోలే బాబా ఆశీస్సులతో క్షేమంగా చేరుకొని వందలాది మెట్లు ఎక్కి “ బాబా బార్ఫానీ”( మంచు శివలింగం), పార్వతీ దేవి,గణపతి దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆ గుహలో వున్నటువంటి పావురాలను కూడా దర్శించడం జరిగింది.

మేము జూలై 7 వ తేదీన వెళ్ళడం వలన ఒక అడుగు పరిమాణం గల శివలింగాన్ని దర్శించుకోవడం జరిగింది. మరునాటికి శివలింగం కరిగిపోయిందట.అమర్నాథ్ తోపాటు ఇతర యాత్రలు విజయవంతంగా చేయడానికి ఆరోగ్యాన్నిచ్చిన భోలే బాబాకు ఎంతగానో బ్ణుణపడివుంటాను.

### స్వర్ణ దేవాలయం

స్వర్ణాలయ ధగధగలు మది పులకిత నిగనిగలు స్వర్ణ దేవాలయం అమృత్ సర్ పంజాబ్. సిక్కుల పవిత్ర గ్రంథం “ఆది గ్రంథ్” యొక్క ఆలయం. సిక్కుల నాలుగవ గురువు గురు రాందాస్ 1577లో స్థాపించాడు అమృత్ సర్ పట్టణం.హరిమందిర్ సాహిబ్ గా ఈ ఆలయం ప్రసిద్ధి చెందినది. ఇక్కడ దుర్గియానా దేవి, లాల్ దేవి మందిరాలను కూడా దర్శించవచ్చు.

### జలియన్ వాలా బాగ్

అమృత్ సర్ లోని స్వర్ణ దేవాలయం సమీపంలో జలియన్ వాలా బాగ్ లో 1919లో రౌలట్ చట్టానికి వ్యతిరేకంగా ఏప్రిల్ 13(బైశాఖి) రోజు సమావేశమైన ప్రజలపై బ్రిటిష్ మిలిటరీ అధికారి జనరల్ డయ్యర్ నేతృత్వంలో జరిగిన మారణకాండలో 379 మంది అమరులయ్యారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన ఆనవాళ్ళు, శవాల నిలయమైన బావి, స్మారక స్థూపం, అమరజ్యోతి చూడవచ్చు.

### వాఘా (అత్తరి )బార్డర్

అత్తరి భారత సరిహద్దులోని గ్రామం వాఘా పాక్ సరిహద్దులో గ్రామం గల ఈ ప్రదేశం చాలా ఉద్విగ్నతతో కూడినది.సరిహద్దు భద్రతా దళాలు సాయంత్రం 6 గంటలకు జెండాను అవనతం చేసే సమయంలో చేసే విన్యాసాలు చూస్తోంటే దేశభక్తి ఉప్పొంగడం పరిపాటి.

### శ్రీ వైష్ణోదేవి మాత

జమ్మూకు చెందిన కాట్రా పట్టణానికి 15 కిలోమీటర్ల దూరంలోని హిమాలయాల్లోని త్రికూట పర్వత శిఖరం పైని గుహలో వెలిసింది వైష్ణోదేవి మాత. మహాకాళి,మహాలక్ష్మి,మహా సరస్వతీ రూపాల్లో దర్శనమిస్తుంది త్రిజగన్మాత.

### లాల్ చౌక్

వద్దు వద్దన్నారు నాడు ముద్దు ముద్దంటున్నారు నేడు. శ్రీనగర్ లోని చరిత్రాత్మక లాల్ చౌక్ లో రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండా

### దాల్ లేక్

సహజ సౌందర్యానికి శ్రీనగర్ ప్రతీక చూడు బోటు షికారుకు దాల్ లేక్ తెస్తుంది మూడు కశ్మీర్ వేసవి రాజధాని శ్రీనగర్ లో 18 కిలోమీటర్ల విస్తరించిన దాల్ లేక్ అతి పెద్ద మంచినీటి సరస్సు.

### బాలా త్రిపుర సుందరి

శ్రీనగర్ లోని హరిప్రభాత్ కొండల్లో నెలకొన్న శ్రీనగర్ ఇష్టదేవిగా ప్రసిద్ధి చెందిన శ్రీ శారికా మాత,చక్రేశ్వరిదేవి( బాలా త్రిపుర సందరి)

### మొఘల్ గార్డెన్స్

శ్రీనగర్ లో పర్సియన్ “చార్ భాగ్ “ శైలిలో 17 వ శతాబ్దంలో మొఘల్ చక్రవర్తులు వేసవి విడిదిగా నిర్మించారు.దాల్ లేక్ సమీపంలోని ఈ గార్డెన్స్ సొగసు చూస్తే మనసు పసందు.

### శ్రీ శంకరరాచార్యుల ఆలయం

శ్రీనగర్ జగద్గురు ఆదిశంకరాచార్యులు ప్రతిష్టించిన శివలింగం మరియు వారు తపమాచరించి అనుగ్రహ భాషణం చేసిన ప్రదేశం.

### శ్రీ ఖీర్ భవానీ ఆలయం

శ్రీనగర్ కు ఈశాన్యంలో 25కిలోమీటర్ల దూరంలోని గందర్బల్ జిల్లాలోని తుల్ముల్లా గ్రామంలో పవిత్రమైన సెలయేటి పై ఈ ఆలయాన్ని నిర్మించారు.ఖీర్ భవానీ, క్షీర్ భవానీ లేదా రాజ్ఞా దేవి అని పిలుస్తారు.పాలు, బియ్యం తో చేసిన నైవేద్యం సమర్పిస్తారు. కశ్మీరీలు ఈ దేవతను రక్షక దేవతగా కొలుస్తారు.

### గుల్ మార్గ్ హిల్ స్టేషన్

“బాబీ” చిత్రంలోని “ హమ్ తుమ్ ఏక్ కమ్రే మే బంద్ హో “ అనే పాటను రిషికపూర్ డింపుల్ కపాడియా తో ఇక్కడ చిత్రీకరించారట. నేనూ ప్రయత్నించాను.

### శ్రీ బైద్యనాథ్

ఉత్తర భారత్లో దక్షిణ భారత దేవాలయ నిర్మాణం తలపించే బైద్యనాథ్ ఆలయం, హిమాచల్ ప్రదేశ్

### శ్రీ వజ్రేశ్వరీ దేవి ఆలయం

శ్రీ వజ్రేశ్వరీ దేవి ఆలయం, శక్తి పీఠం కాంగ్రా, హిమాచల్ ప్రదేశ్.సతీదేవి యొక్క ఎడమ వక్షోజము ఇక్కడ పడిందని భావిస్తారు.ఈ ఆలయం 1905 లో వచ్చిన భూకంపంలో శిథిలం కావడంతో 1922 లో పునర్నిర్మాణం జరిగింది.దీనినే కాంగ్రా దేవి ఆలయం అని కూడా పిలుస్తారు

### శ్రీ జ్వాలాముఖి శక్తిపీఠం

సతీ దేవి యొక్క నాలిక పడిన ప్రదేశంగా ప్రసిద్ధి చెందిన ఈ ఆలయంలో హిమాచల్ ప్రదేశ్ లో కలదు. ఇక్కడ ఎలాంటి విగ్రహం ఉండదు. రాతి చరియల్లో నుంచి వెలువడే సహజమైన జ్వాల (జ్యోతి) ను ఇక్కడ ఆరాధిస్తారు

### శ్రీ నైనాదేవి శక్తిపీఠం

హిమాచల్ ప్రదేశ్ లో గల ఈ ఆలయం సతీ దేవి యొక్క కండ్లు పడిన ప్రదేశంగా ప్రసిద్ధి చెందినది . శివాలిక్ పర్వత శ్రేణులలో గల ప్రకృతి సౌందర్యం గల ఈ ఆలయం రోప్ వే ద్వారా వెళ్లి ఆరాధిస్తారు

### శ్రీ మానసాదేవి శక్తిపీఠం

పంచకుల, చండీగఢ్. శివాలిక్ పర్వత పాదాల చెంతన తెల్లని డోములు, ఎర్రటి చారలతో బిలాస్ పూర్ గ్రామంలో 100 ఎకరాల్లో వెలసిన ఈ ఆలయంలో నవరాత్రుల వేడుకలు ఘనంగా జరుగుతాయి. మెట్లు ఎక్కే అవసరం లేకుండా లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయడం ఇక్కడి ప్రత్యేకత.

### శ్రీ చింతిపూర్ణ శక్తిపీఠం

హిమాచల్ ప్రదేశ్ లోని ఉమా జిల్లాలో గలదు.సతీ దేవి యొక్క పాదాలు పడిన ప్రదేశంగా ప్రసిద్ధి చెందినది ఈ ఆలయం . శివాలిక్ పర్వత శ్రేణులలో గల ప్రకృతి సౌందర్యంగల ఈ ప్రదేశం మానసిక ప్రశాంతతను కలిగించి చింతలను తొలగిస్తుంది.

### ధర్మ క్షేత్రం- కురుక్షేత్రం

హర్యానా రాష్ట్రం లోని కురుక్షేత్రం 18 రోజుల మహాభారత యుద్ధానికే కాకుండా జ్యోతిసర్ లో ప్రపంచ ప్రసిద్ధి భగవద్గీతను శ్రీకృష్ణుడు అర్జునుడికి బోధించిన ప్రదేశం కురుక్షేత్రం

### అంపశయ్య

కురుక్షేత్రం లోని బాన్ గంగా లో భీష్ముడు అంపశయ్య పై వుండి లలితా సహస్రనామాలు చెప్పిన ప్రదేశం

## సామాజిక సేవాలో ప్రజలకు మరింత సేవలు అందించాలి: ప్రొఫెసర్ కోదండరాం.

**- ఎంఎంసీ జాయింట్ కమిషనర్ల పదవీ విరమణ వేడుకలు..**

**జర్నలిస్ట్ డైరీ. నాగోలు:** ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతాయుతంగా పనిచేసిన మీరు పదవీ విరమణ అనంతరం ఏ మాత్రం విశ్రమించకుండా సామాజిక సేవా రంగంలోకి వచ్చి ప్రజలకు మరింత సేవలు చేయాలని డాక్టర్ తిప్పర్తి యాదయ్యకు ఎమ్మెల్సీ టీజేఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం సూచించారు. ఎంఎంసీ జాయింట్ కమిషనర్లు డాక్టర్ తిప్పర్తి యాదయ్య, మోహన్రెడ్డిల పదవీ విరమణ వేడుకలు శుక్రవారం నాగోలులోని దేవకీ కన్వెన్షన్ వెంటర్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్సీలు ప్రొ. కోదండరాం, నెల్లికంటి సత్యం, సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్రెడ్డి, ప్రజాగాయకురాలు విమలక్క సమాచార శాఖ మాజీ చైర్మన్ కట్ట శేఖర్ రెడ్డి. గీతకార్మికుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గాడ్ తో పాటు ఇతర ప్రముఖులు విచ్చేసి వారిని శాలువాలతో సన్మానించి, పూలమాలలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొ. కోదండరాం మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే ప్రజా సేవ చేయాలన్న సంకల్పం ఉన్న తిప్పర్తి యాదయ్య. ప్రభుత్వ ఉద్యోగిగా బాధ్యతలు చేపడుతూనే తోటి ఉద్యోగుల సమస్యలపైనా తనవంతుగా పోరాటాలు చేశారని గుర్తు చేశారు. పదవీ విరమణానంతరం ఏ మాత్రం విశ్రమించకుండా ప్రజా సేవ చేసేందుకు సామాజిక రంగంలోకి రావాలంటూ ఆహ్వానించారు. డాక్టర్ తిప్పర్తి యాదయ్య, మోహన్రెడ్డిలకు పదవీవిరమణ శుభాకాంక్షలు తెలిపిన వారిలో జీహెచ్ఎంసీ ఆడిషనల్ కమిషనర్లు రఘుప్రసాద్, రవికిరణ్, శంకరయ్య, మాజీ ఎమ్మెల్యే ఉజ్జని యాదగిరిరావు, ప్రజా నాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహా, తెలంగాణ మున్సిపల్ కార్మిక ఉద్యోగుల సంఘం అధ్యకుడు జగన్మోహన్, కార్యదర్శి అశోక్ రెడ్డి, పీహెచ్ కృష్ణ, టీవీవీ రాష్ట్ర అధ్యక్షులు అంబడి నాగయ్య, నాయకులు ఏమరత్నం, బొమ్మగొని ప్రభాకర్డ్, ఆదిరెడ్డి, స్టాలిన్, శ్రావణ్ కుమార్, పల్లె వినయ్ కుమార్ గౌడ్, మాస్టర్జి, తిప్పర్తి మహేష్, రాములుగౌడ్, కాచం సత్యనారాయణ, జర్నలిస్టులు ప్రవీణ్ కుమార్, పల్లె వెంకన్న. చిత్రం వైదులు, కటకం సుబాష్, సుంకరి చంద్రశేఖర్ గౌడ్, దేవర్ల మహేష్, దండెంపల్లి మహేష్ బాబు, శ్రీధర్, అరుణ్ గాడ్ వివిధ శాఖల అధికారులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు ఉన్నారు.







పదవి విరమణ పొందిన ఎంఎంసీ జాయింట్ కమిషనర్లను సన్మానం చేస్తున్న ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం

## ఫార్ములా ఈ కార్ రేస్ కేసు పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వ రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగమే

**- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** పార్ములా లా-ఈ కార్ అక్రమ కేసు విచారణలో భాగంగా నాంపల్లి ఏసీబీ కోర్టుకు హాజరయ్యే ముందు,బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తన కొకపేట నివాసంలో పార్టీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు ఈ భేటీలో పలువురు మాజీ మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి పాల్గొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కావాలనే కక్షసాధింపు చర్యలతో ఈ అక్రమ కేసు పెట్టిందని, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ను ప్రపంచవ్యాప్తంగా పెంచేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ అంతర్జాతీయ రేస్ను నిర్వహిస్తే,ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానిపై అసత్య ఆరోపణలు చేస్తూ కేటీఆర్ గారిపై పై తప్పుడు కేసులు మోపిందని బిఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా ఖండిస్తున్నాయి దీనిని రాజకీయంగా, న్యాయపరంగా ఎలా ఎదుర్కోవాలో అధిష్టానం కి తెలుసని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తెలిపారు.ఈ భేటీ అనంతరం నేతలందరితో కలిసి కేటీఆర్ నాంపల్లి కోర్టుకు బయలుదేరి వెళ్లారు.

## కాశీ జగద్గురు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామి ఆశీస్సులు పొందిన మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్, వీరశైవ సమాజం అధ్యక్షుడు అగ్గనూర్ బసవేశ్వర్ కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా రాయచూరు పట్టణంలో శ్రీశ్రీ కాశీ జగద్గురు డాక్టర్ చంద్రశేఖర శివాచార్య మహాస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, షాద్‌నగర్ ప్రాంతం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని మహాస్వామి వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం అధ్యక్షుడు బొబ్బిలి ప్రవీణ్, పట్నం శెట్టి సంతోష్ కుమార్, కడియాల శివకుమార్, సుంకు సర్వేశ్వర్, కిషన్‌నగర్ వేద పాఠశాల అధ్యాపకులు సంగయ్య స్వామి తదితరులు పాల్గొని జగద్గురు మహాస్వామి వారి ఆశీస్సులు పొందారు.

## జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య పదవి విరమణ మహోత్సవం



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (,జర్నలిస్ట్ డైరీ) :** తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రధాన కార్యదర్శి జిహెచ్ఎంసి జాయింట్ కమిషనర్ డాక్టర్ తిప్పర్తి యాదయ్య పదవీ విరమణ పొందిన సందర్భంగా గణ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ విద్యావంతుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నాగన్న, కోశాధికారి టి జి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ, రాష్ట్ర నాయకుడు పందుల సాయిలు, సత్యం హరీష్, సుమలత మొదలగుండు నాయకులు పాల్గొన్నారు

## ప్రముఖ పౌల్ట్రీ రైతు పాతూరి సత్యనారాయణ ఇంద్రాదేవి దంపతుల 55 వ వివాహ వార్షికోత్సం సందర్భంగా పేద విద్యార్థికి ఆర్థిక సహాయం.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణానికి చెందిన ప్రముఖ పౌల్ట్రీ రైతు పాతూరి సత్యనారాయణ ఇంద్రాదేవి దంపతుల 55 వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా జమ్మూ లో ఐఐటీ సాధించిన దీపికా అనే పేద విద్యార్థినికి 11 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ విద్యార్థిని కి సహాయ సహకారాలు అందించిన, సమాచారం అందించిన జర్నలిస్ట్ కెపి కి అభినందనలు తెలిపారు.

## సాహితీ కళా భారతి ఆధ్వర్యంలో నాడు-నేడు పుస్తక ఆవిష్కరణ.



**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి రచించిన నాడు – నేడు పుస్తకాన్ని షాద్ నగర్ పిడిఆర్ కన్వెన్షన్ లో సాహితీ కళా భారతి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అగ్గినూరి బాశేశ్వర్ , హైకోర్టు న్యాయవాది విజయ్ లు ఆవిష్కరించి మొదటి కాపీ నీ విశ్వ హిందూ పరిషత్ నాయకులు బండారి రమేష్ , డాక్టర్ వెంకటరెడ్డి లకు అందజేశారు..

అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... నా మిత్రుడు చెంది మహేందర్ రెడ్డి ఒక న్యాయవాదిగా కాకుండా సమాజానికి ఉపయోగ పడే కవితలను నాడు – నేడు అనే పుస్తక రూపంలో తీసుకు రావడం గర్వంగా ఉందని కొనియాడారు. చిన్నతనం నుంచి కోడా సమాజం పట్ల బాధ్యతతో నడుచుకుంటూ ఒకో మెట్టు ఎదిగిన వ్యక్తి మహేందర్ రెడ్డి అన్నారు...ఈ కార్యక్రమానికి విశ్వ హిందూ పరిషత్ నాయకులు బండారు రమేష్ అధ్యక్షత వహించగా, సాహితీ కళా భారతి కార్యదర్శి హరీష్ శర్మ వ్యాఖ్యాతగా వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త, కవి వంగూరి గంగి రెడ్డి, కార్మిక నేత పినపాక ప్రభాకర్, జర్నలిస్ట్ మోహన్ రెడ్డి , కవి భాస్కర యోగి, మాజీ జడ్పీటీసీ వెంకట్రామ్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కరుణాకర్, టీచర్ జేఏసీ నాయకులు శ్రీధర్ రెడ్డి, కౌన్సిలర్ అశోక్, స్వామి, అబ్దుల్ రబ్ జామి, దొడ్డి శ్రీనివాస్, రమణయ్య, జానకమ్మ తదితరులు పాల్గొన్నారు.

# దేశ, విదేశాల్లో గౌరవాన్ని కోల్పోతున్న అగ్రరాజ్యాలు

ఒక దేశం గొప్పదనం కేవలం దాని సైనిక శక్తి, ఆర్థిక బలం లేదా సాంకేతిక పురోగతితో మాత్రమే నిర్ణయించదు. ప్రపంచ ప్రజల్లో ఆ దేశంపై ఏర్పడే నమ్మకం, గౌరవం, సానుకూల అభిప్రాయం కూడా అంతే కీలకం. అంతర్జాతీయ రాజకీయాల్లో దీనినే "సాఫ్ట్ పవర్" లేదా ప్రపంచ ప్రతిష్ఠగా పేర్కొంటారు. ఇటీవల విడుదలైన డెమోక్రసీ పర్సెప్షన్ ఇండెక్స్--2026 ప్రపంచ ప్రజల అభిప్రాయాల్లో గణనీయమైన మార్పులను వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ సర్వేలో ఇజ్రాయెల్ అత్యంత ప్రతికూల అభిప్రాయం పొందిన దేశంగా నిలవగా, అమెరికా కూడా ప్రతికూలంగా భావిస్తున్న దేశాల జాబితాలో చోటు దక్కించుకుంది. ఇది యాదృచ్ఛిక పరిణామం కాదు; ప్రపంచ రాజకీయాల్లో జరుగుతున్న మార్పులకు ప్రతిబింబం. ఈ దేశాల్లో నివసించె ప్రజలు, మేధావులు, విద్యావేత్తలు, జర్నలిస్టులు కూడా తమ ప్రభుత్వాలు అనుసరిస్తున్న జాతీయ, అంతర్జాతీయ విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉద్యామాలు చేశారు. ఈ నేపథ్యంలో మరోవైపు చూస్తే స్విట్జర్లాండ్, కెనడా, జపాన్, స్వీడన్, నార్వే వంటి దేశాలు అత్యంత సానుకూల అభిప్రాయాన్ని సంపాదించాయి. శాంతియుత విదేశాంగ విధానం, మానవ హక్కుల పరిరక్షణ, బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలు, సమర్థవంతమైన సంక్షేమ పాలన వంటి అంశాలు వాటికి ప్రపంచవ్యాప్తంగా విశ్వసనీయతను తెచ్చిపెట్టాయి. సైనిక శక్తికంటే నైతిక నాయకత్వం గొప్పదనే సందేశాన్ని ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై ప్రతికూల అభిప్రాయం పెరగడానికి గాజా యుద్ధమే ప్రధాన కారణంగా కనిపిస్తోంది. భారీ స్థాయిలో పౌరుల మరణాలు, ఆసుపత్రులు, పాఠశాలలు, శరణార్థి శిబిరాలపై దాడుల ఆరోపణలు ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళనకు దారితీశాయి. ఐక్యరాజ్యసమితి, అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థలు పదేపదే ఆందోళన వ్యక్తం చేసినప్పటికీ పరిస్థితుల్లో ఆశించిన మార్పు కనిపించలేదు. సైనిక విజయాలు సాధించినా ప్రపంచ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతే దీర్ఘకాలంలో తీవ్రమైన మూల్యం చెల్లించాల్సి వస్తుందని ఇజ్రాయెల్ పరిస్థితి సూచిస్తోంది.

అమెరికాపై పెరుగుతున్న ప్రతికూల అభిప్రాయం కూడా గమనించదగ్గ అంశమే. ఒకప్పుడు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ, మానవ హక్కులకు ప్రతీకగా భావించిన అమెరికా, ఇరాక్, అఫ్ఘానిస్తాన్ యుద్ధాలు, మధ్యప్రాచ్య విధానాలు, గాజా సంక్షోభంలో



ఇజ్రాయెల్‌కు బేషరతు మద్దతు, అలాగే మరో అగ్ర రాజ్యం రష్యాకు వ్యతిరేకంగా ఉక్రెయిన్ కు అమెరికా ఆయుధాలు, సాంకేతిక,ఆర్థిక సహాయం అందించటం ఇలా అంతర్జాతీయ అంశాల్లో మెజారిటీ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందన్న విమర్శల కారణంగా తన ప్రపంచ ప్రతిష్ఠను ట్రంప్ మూలంగా దెబ్బతింటుంది. ఇది సమకాలీన అంతర్జాతీయ రాజకీయాల్లో ఒక ముఖ్యమైన పరిణామం. ప్రపంచ రాజకీయాలు కూడా వేగంగా మారుతున్నాయి. ఒకే అగ్రరాజ్యం ఆధిపత్యం క్రమంగా తగ్గుతూ, బహుళ ధ్రువ ప్రపంచ వ్యవస్థ బలపడుతోంది. చైనా, భారత్, మధ్యప్రాచ్య దేశాలు, ఆగ్నేయాసియా దేశాలు, బ్రిక్స్ వంటి వేదికలు ప్రపంచ వ్యవహారాల్లో తమ ప్రభావాన్ని పెంచుకుంటున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజల విశ్వాసాన్ని పొందడం పెట్టుబడులు, వాణిజ్యం, విద్య, పర్యాటకం, దౌత్య సంబంధాలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతోంది. ఈ సర్వేలో ప్రపంచంలో అత్యంత అధిక జన సంఖ్య కలిగిన,6వ, అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్‌కు కూడా స్వల్ప ప్రతికూల స్కోరు రావడం ఆలోచించాల్సిన విషయమే. ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న ఆర్థిక వ్యవస్థగా, అంతరిక్షం, డిజిటల్ సాంకేతికత, ఔషధ రంగాల్లో భారత్ విశేష విజయాలు సాధించింది. అయితే గత కొన్నేళ్లుగా మత సామరస్యం, మైనారిటీల హక్కులు, భావ ప్రకటనా స్వేచ్ఛ, మీడియా స్వాతంత్ర్యం వంటి అంశాలపై అంతర్జాతీయ స్థాయిలో వ్యక్తమవుతున్న ఆందోళనలు దేశ ప్రతిష్ఠపై ప్రభావం చూపుతున్నాయని పలు నివేదికలు సూచిస్తున్నాయి. ఆర్థిక, సైనిక అభివృద్ధితో పాటు ప్రజాస్వామ్య విలువలను బలోపేతం చేసినప్పుడే ప్రపంచ గౌరవం మరింత పెరుగుతుంది. ఇటీవల కాక్రోచ్ జనతాపార్టీ నాయకులు నిర్వహించిన శాంతియుత నిరసన దీక్షలు, నీట్ పరీక్ష పేపర్ల లీకేజీ విషయంలో విద్యార్థులకు అండగా వాంగ్ చుక్ చేపట్టిన 21 రోజుల నిరాహారదీక్ష, ఆపైన దేశ వ్యాప్తంగా తరలివచ్చిన విద్యార్థులు, యువకులు, వారి తల్లితండ్రులు, ఇతర పౌరులు ఆ ఉద్యమానికి మద్దతుగా నిలిచారు. శాంతియుతంగా సాగుతున్న ఉద్యమంపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. నిరాయుధులపై లాంటి చార్జీ, బాష్పవాయువు ప్రయోగం, నిషేధిత పెల్లెట్ తూటాల ప్రయోగం,ఏకే 47 గన్స్ వాడకం దేశంలో అలజడి సృష్టించింది. క్రమంగా పార్లమెంటులో విపక్షాలు బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విద్యార్థులు వ్యతిరేక విధానాలపై ధ్వజం ఎత్తాయి. ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినా , పోలీసులు దురుసు ప్రవర్తన పై హోం మంత్రి అమిత్ షా, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ బాధ్యత వహించాలి అని డిమాండ్ చేశారు. ఉద్యమాన్ని విరమించిన విద్యార్థులపై, ఉద్యమాన్ని సమర్థించిన వారిలో కొందరి పై, యువతీయువకుల పై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయటాన్ని సుప్రీంకోర్టుతో సహా దేశ వ్యాప్తంగా ప్రజలు తమ నిరసనను బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యక్తం అయ్యింది.

అయితే ఇలాంటి విదేశీ సర్వేలను అంతిమ సత్యంగా భావించకూడదు. నమూనా ఎంపిక, సర్వే జరిగిన సమయం, అంతర్జాతీయ సంఘటనలు వంటి అంశాలు ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేస్తాయి. అయినప్పటికీ ప్రపంచ ప్రజల మనోభావాలు ఏ దిశగా మారుతున్నాయో తెలుసుకోవడానికి ఇవి ముఖ్యమైన సూచికలుగా ఉపయోగపడతాయి. అంతిమంగా, అంతర్జాతీయ గౌరవాన్ని సంపాదించడం కష్టం; కోల్పోవడం చాలా సులభం. సైనిక శక్తితో భూభాగాలను జయించవచ్చు, కానీ ప్రపంచ ప్రజల మనసులను గెలవాలంటే న్యాయం, శాంతి, మానవత్వం, ప్రజాస్వామ్య విలువల పట్ల నిజమైన నిబద్ధత అవసరం. ఇరవై ఒకటో శతాబ్దంలో ఒక దేశ అసలైన బలం దాని ఆయుధాగారంలో కాదు; ప్రపంచ ప్రజల విశ్వాసం, గౌరవంలోనే ఉంది. అదే నేటి అంతర్జాతీయ రాజకీయాలకు కొత్త ప్రమాణంగా మారుతోంది.

**డా. కోలాహలం రామ్ కిశోర్.**
ramkishore.1504@gmail.com

# సర్ లో జిల్లేడు చౌదరిగూడెం వంద శాతం పూర్తి

**సహకరించిన మండల సర్పంచులు, నాయకులకు కృతజ్ఞత తెలిపిన తహసీల్దార్ జగదీశ్వర్**

**జిల్లాలో రెండవ స్థానం**





**రంగారెడ్డి జిల్లా బ్యూరో, జూలై 31 (జర్నలిస్ట్ డైరీ) :** ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) లో జిల్లేడు చౌదరిగూడెం మండలం 100 శాతం పూర్తయినట్లు తహశీల్దార్ జగదీశ్వర్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల స్థాయి సమీక్ష సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు ఈ సందర్భంగా తహసిల్దార్ జగదీశ్వర్ ఎమ్మెల్యేకు వివరిస్తూ జిల్లేడు చౌదరిగుడెం మండలం సర్ ప్రక్రియను 100శాతం పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలో 24 గ్రామపంచాయతీలు 32 పోలింగ్ స్టేషన్ లలో 25664 మంది ఓటర్లకు ఏనుమరేషన్ ఫారాలు ఇచ్చి వారి ద్వారా వివరాలు సేకరించినట్లు తెలిపారు ఆ పూర్తి వివరాలను డిజిటలైజేషన్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ జగదీశ్వర్ అన్ని గ్రామాల సర్పంచులు, బి ఎల్ వో లు ప్రభుత్వ అనుబంధ ంగా పనిచేసే సిబ్బందితోపాటు అన్ని పార్టీల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు మీ అందరి సహకారంతో 100% సర్ ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. జిల్లేడు చౌదరిగుడా మండలం 100% పూర్తి అయినప్పటి రికార్డుల ప్రకారం జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది.

# వర్షాకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **విద్యుత్ భద్రతపై ఎస్ హెచ్ఓ ఎస్. వెంకటేశ్వర్లు పలు సూచనలు**

**ఆమనగల్లు,జులై 31 (జర్నలిస్ట్ డైరీ) :** వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా మండలంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఎస్.వెంకటేశ్వర్లు విద్యుత్ భద్రతపై పలు సూచనలు చేశారు. శుక్రవారం ఆయన"నేటి దర్శిని"దినపత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ వర్షాకాలంలో విద్యుత్ ప్రమాదాల అవకాశాలు ఎక్కువగా ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇటీవల రాష్ట్రంలో వర్షాల సమయంలో విద్యుత్ వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించడం అత్యంత అవసరమని అన్నారు.

**ప్రజలు తప్పనిసరిగా పాటించవలసిన జాగ్రత్తలు....**

తెగిపోయిన లేదా కిందపడిన విద్యుత్ తీగలకు ఎట్టి పరిస్థితుల్లోనూ దగ్గరగా వెళ్లవద్దని, విద్యుత్ స్తంభాలు,ట్రాన్స్ఫార్మర్లు, జంక్షన్ బాక్సుల వద్ద,నీరు



నిల్వ ఉంటే వాటికి దూరంగా ఉండాలని తెలిపారు. తడి చేతులతో విద్యుత్ స్విచ్ లు లేదా ఎలక్ట్రికల్ పరికరాలను తాకవద్దని,పిల్లలను విద్యుత్ స్తంభాలు,తీగలు, ట్రాన్స్ఫార్మర్ల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా చూడాలని తెలిపారు. ఇంట్లో వైరింగ్,ఎర్తింగ్ సరిగా ఉందో లేదో పరిశీలించుకుని, లోపాలు ఉంటే అర్హత కలిగిన ఎలక్ట్రీషియన్ తోనే మరమ్మతులు చేయించాలని అన్నారు. చెట్లు విద్యుత్ తీగల పై పడినా లేదా తీగలు వాలి కనిపించిన వెంటనే విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలి అని తెలిపారు. వర్షం,ఉరుములు మెరుపుల సమయంలో విద్యుత్ స్తంభాలు లేదా చెట్ల కింద నిలబడవద్దని, ఎవరైనా విద్యుత్ షాక్ కు గురైతే నేరుగా తాకకుండా, ముందుగా విద్యుత్ సరఫరా నిలిపివేసి సహాయక చర్యలు చేపట్టి వెంటనే 108 లేదా 100 సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి అని ఆమనగల్లు ఎస్ హెచ్ఓ ఎస్. వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

జర్నలిస్ట్ డైరీ
తెలుగు దినపత్రిక



## నభా నటేష్ స్టన్నింగ్ లుక్స్..

# భిమానులకు అప్‌డేట్..
# కార్తీ 'సర్దార్ 2' టీజర్ లాంచ్‌కి టైం ఫిక్స్!




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం 'సర్దార్ 2'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో గ్లామరస్ బ్యూటీ మాళవిక మోహనన్ కథానాయకిగా నటిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఎప్పటికప్పుడు ఆసక్తికరమైన అప్‌డేట్స్ ఇస్తూ ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ ట్రీట్ రాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ క్రమంలోనే హీరో కార్తీ తాజాగా ఒక పవర్-ప్యాక్డ్ కొత్త పోస్టర్‌ను తన సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పారు. 'సర్దార్ 2' సినిమా టీజర్‌ను నేడు శుక్రవారం సాయంత్రం సరిగ్గా 7 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ఆయన కన్ఫర్మ్ చేశారు. దీంతో కోలీవుడ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని కార్తీ అభిమానులు ఈ హై-వోల్టేజ్ టీజర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి పార్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ కావడంతో, ఈ సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ చిత్రంలో టాలెంటెడ్ నటుడు ఎస్.జె. సూర్య పవర్‌ఫుల్ విలన్ పాత్రలో నటిస్తుండటం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. ఇక మొదటి భాగానికి అద్భుతమైన నేపథ్య సంగీతం అందించిన సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సీఎస్, ఈసారి కూడా తన మ్యూజిక్‌తో అదరగొట్టడానికి సిద్ధమయ్యారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ఈ సినిమాను సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా అత్యంత గ్రాండ్‌గా పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నేడు రాబోతున్న టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను రెట్టింపు చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# హిట్లు కొట్టినా పట్టించుకోవడం లేదే..!


### అవకాశాల కోసం ఎదురుచూస్తున్న కేథరిన్ థ్రెసా

మోడల్ గా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత హీరోయిన్ అయింది అందాల ముద్దుగుమ్మ కేథరిన్ థ్రెసా. హీరోయిన్ గా కెరీర్ మొదలు పెట్టి తొలి సినిమాతోనే మంచి హిట్ అందుకుంది. ఆ తర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది ఈ అమ్మడు.. పూరీజగనాద్ దర్శకత్వంలో తెరకెక్కిన ఇద్దరమ్మాయిలతో అనే సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది. ఈ సినిమాలో అల్లు అర్జున్ సరసన నటించి ఆకట్టుకుంది. తొలి సినిమాలో గ్లామరస్ గా కనిపించి మెప్పించింది కేథరిన్ థ్రెసా. సినిమా డిజాస్టర్ అయినా ఈ ముద్దుగుమ్మ గ్లామర్ కు మంచి మార్కులు పడ్డాయి.. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసి మెప్పించింది. కానీ సాలిడ్ సక్సెస్ మాత్రం అందుకోలేకపోయింది ఈ చిన్నది. స్టార్ హీరోల సినిమాల్లో నటించిన హిట్స్ పడలేదు. అదే క్రమంలో ఆచితూచి సినిమాలు ఎంచుకుంటూ వచ్చింది. మెయిన్ హీరోయిన్ గానే కాదు సెకండ్ హీరోయిన్ గానూ సినిమాలు చేసింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ సరైనోడు సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. ఈ సినిమాలో సెకండ్ హీరోయిన్ గా నటించింది. అలాగే రానా నేనే రాజు నేనే మంత్రి సినిమాలోనూ సెకండ్ హీరోయిన్ గా కీలక పాత్రలో మెరిసింది. ఇక కళ్యాణ్ రామ్ నటించిన బింబిసార సినిమాతో భారీ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ సినిమాలో కూడా ఇద్దరు హీరోయిన్స్ నటించారు. ఇలా చాలా వరకు సెకండ్ హీరోయిన్ గానే మెప్పించింది కేథరిన్ థ్రెసా. వీటితోపాటే ..

చిరంజీవి రవితేజ నటించిన వాల్తేరు వీరయ్య సినిమాల్లో నటించి ఆకట్టుకుంది. ఈ సినిమాలో రవితేజ సరసన నటించింది. ఈ సినిమాలన్నీ మంచి విజయాలను అందుకున్నాయి. మెయిన్ హీరోయిన్ గానే కాదు, సెకండ్ హీరోయిన్ గానూ నటించి ఆకట్టుకుంది ఈ అందాల భామ. వరుసగా హిట్స్ అందుకుంటుంది కానీ మెయిన్ హీరోయిన్ గా అనుకున్నంతగా గుర్తింపు మాత్రం తెచ్చుకోలేకపోతుంది ఈ బ్యూటీ. ఇక ఇటీవలే మన శంకర వరప్రసాద్ గారు అనే సినిమాలో నటించింది. ఈ సినిమాలో చిరంజీవి అసిస్టెంట్ గా కనిపించింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. అయినా కూడా కేథరిన్ థ్రెసాకు ఆశించిన స్థాయిలో అవకాశాలు రావడం లేదు. సినిమాలతోనే కాదు సోషల్ మీడియాలోనూ ఈ బ్యూటీ తన అందాలతో అదరగొడుతుంది. తన గ్లామరస్ ఫొటోలతో కుర్రకారు మతిపోగొడుతోంది ఈ ముద్దుగుమ్మ.



## కార్తీ 'సర్దార్ 2' టీజర్
# లాంచ్‌కి టైం ఫిక్స్!




కోలీవుడ్ టాలెంటెడ్ హీరో కార్తీ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా సీక్వెల్ చిత్రం 'సర్దార్ 2'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. పీఎస్ మిత్రన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో గ్లామరస్ బ్యూటీ మాళవిక మోహనన్ కథానాయకిగా నటిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ ప్రిన్స్ పిక్చర్స్ బ్యానర్‌పై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కాగా, ఈ సినిమాకు సంబంధించి మేకర్స్ ఎప్పటికప్పుడు ఆసక్తికరమైన అప్‌డేట్స్ ఇస్తూ ప్రేక్షకుల్లో హైప్ క్రియేట్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి ఓ సాలిడ్ ట్రీట్ రాబోతున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ క్రమంలోనే హీరో కార్తీ తాజాగా ఒక పవర్-ప్యాక్డ్ కొత్త పోస్టర్‌ను తన సోషల్ మీడియా వేదికగా షేర్ చేస్తూ అభిమానులకు అదిరిపోయే గుడ్ న్యూస్ చెప్పారు. 'సర్దార్ 2' సినిమా టీజర్‌ను నేడు శుక్రవారం సాయంత్రం సరిగ్గా 7 గంటలకు విడుదల చేయబోతున్నట్లు ఆయన కన్ఫర్మ్ చేశారు. దీంతో కోలీవుడ్‌తో పాటు తెలుగు రాష్ట్రాల్లోని కార్తీ అభిమానులు ఈ హై-వోల్టేజ్ టీజర్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మొదటి పార్ట్ బ్లాక్‌బస్టర్ హిట్ కావడంతో, ఈ సీక్వెల్‌పై అంచనాలు తారాస్థాయికి చేరాయి. ఈ చిత్రంలో టాలెంటెడ్ నటుడు ఎస్.జె. సూర్య పవర్‌ఫుల్ విలన్ పాత్రలో నటిస్తుండటం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. ఇక మొదటి భాగానికి అద్భుతమైన నేపథ్య సంగీతం అందించిన సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ సామ్ సీఎస్, ఈసారి కూడా తన మ్యూజిక్‌తో అదరగొట్టడానికి సిద్ధమయ్యారు. అన్ని హంగులను పూర్తి చేసుకుని ఈ సినిమాను సెప్టెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా అత్యంత గ్రాండ్‌గా పాన్ ఇండియా లెవెల్‌లో విడుదల చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. నేడు రాబోతున్న టీజర్ సినిమాపై ఉన్న అంచనాలను రెట్టింపు చేయడం ఖాయమని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి.

# ఆ విషయం గురించి రోజూ ప్రార్థిస్తా!



పెద్దగా మేకప్‌హంగులు లేకుండా తెరపై సహజసిద్ధమైన అందంతో మెరిసిపోతుంటుంది తమిళ సోయగం సాయిపల్లవి. అందుకే అభిమానులు ఆమె నేచురల్ బ్యూటీ అని పిలుస్తుంటారు. నటనతో పాటు అందంలో కూడా సహజత్వంతో అలరారే ఈ భామ సౌందర్య ఉత్పత్తులకు చాలా దూరంగా ఉంటుందన్న విషయం తెలిసిందే. వాటి బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రచారానికి కూడా అస్సలు అంగీకరించదు. తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో తన చర్మసంరక్షణ, ఆహారపు అలవాట్ల గురించి ఆసక్తికరమైన విషయాన్ని పంచుకుందీ అమ్మడు. ఖరీదైన సౌందర్య ఉత్పత్తులు, మేకప్ కంటే శారీరక ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టడం చాలా ముఖ్యమని, అదే సహజమైన అందాన్ని తీసుకొస్తుందని అభిప్రాయపడింది. ఆహారం విషయంలో నేను పరిమితుల్ని పాటిస్తా. వెజిటెబుల్స్‌తో పాటు నట్స్ ఎక్కువగా తీసుకుంటా. ఎక్సర్‌సైజ్‌ని నా దినచర్యలో ఓ భాగంగా చేసుకున్నా' అని చెప్పింది. తానింతవరకూ షాంపు ఉపయోగించలేదని, కేశసంరక్షణ కోసం అలోవెరాతో తయారుచేసిన నేచురల్ షాంపుని వాడతానని, జుట్టుని మూడురోజులకు ఒకసారి మాత్రమే శుభ్రం చేసుకుంటానని సాయిపల్లవి చెప్పింది. అన్నింటికంటే ముఖ్యంగా జట్టు అస్సలే ఊడిపోవద్దని ప్రతి రోజు దేవుణ్ణి ప్రార్థిస్తుంటానని, అది మానసికంగా చాలా ప్రభావం చూపిస్తుందని చెప్పుకొచ్చిందీ భామ. ప్రస్తుతం సాయిపల్లవి 'రామాయణ' చిత్రంలో సీత పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే.

Printed, Published and Owned by SITARALLA SRIRAMULU and Printed at M/s SRI DIVYA PRINTERS, Plot No. 33 & 34, 2nd Floor, Vasthu Colony, LB Nagar, Ranga Reddy, Telangana - 500074 and Published at H.No. 10-1-101/10. Bhagya Nagar Colony, Lingojiguda, Saroornagar, Ranga Reddy, Telangana - 500035. EDITOR: SITARALLA SRIRAMULU , RNI. No. TELTEL/2015/62524. Cell: 9966443465